గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 245, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 15 - అక్టోబర్ - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం


2

- బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లిన వారి నుంచి ముక్కుపిండి వసూలు చేశారన్న హరీశ్ రావు
- జేబీఎస్ నుంచి సిద్దిపేటకు రూ.200 వసూలు చేశారన్న హరీశ్ రావు
- హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు రూ.420 వసూలు చేశారని ఆగ్రహం

హైదరాబాద్ : దసరా పండుగపూట ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికంగా వసూలు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఇందుకు సంబంధించి హన్మకొండ - ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట - జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు.

## దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను
# తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం


2లో

- మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారు..?
- గంగోత్రికి ఒక న్యాయం.. మా మూసీ నదికి మరో న్యాయమా..?
- రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం..

హైదరాబాద్ : వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమే మిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు కేటీఆర్. మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారు..? దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్

## మరో రెండు విమానాలు, ఒక రైలుకు బాంబు బెదిరింపులు


2

- నిబంధనల ప్రకారం రెండు విమానాల్లోనూ తనిఖీలు
- ముంబై-హౌరా మెయిల్‌ను పేల్చివేస్తామంటూ బెదిరింపు సందేశం
- తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువు దొరకలేదని వెల్లడి


## కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం కేసు...
# 18న ఆ నలుగురి వాంగ్మూలం నమోదు

- కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం దావా
- పిటిషన్‌పై విచారణ జరిపిన నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు
- బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేయనున్న కోర్టు


వివరాలు 2లో..

## ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి
# నోబెల్ బహుమతి-ఎందుకంటే..

- డారన్ ఏస్‌మొగ్లు, సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్‌సన్‌ను వరించిన నోబెల్
- సంస్థల ఏర్పాటు, దేశాల మధ్య సంపదలో అసమానతలపై అధ్యయనం
- ఆల్ఫ్రెడ్ నోబెల్ జ్ఞాపకార్థం నోబెల్ బహుమతి అందజేత


వివరాలు 2లో..

## తెలంగాణలో ఉండేలా... డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి
## క్యాట్‌ను ఆశ్రయించిన ఆమ్రపాలి


2

- డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని క్యాట్‌ను ఆశ్రయించిన నలుగురు అధికారులు
- తెలంగాణ నుంచి ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్
- ఏపీలోనే కొనసాగేలా చూడాలని క్యాట్‌ను ఆశ్రయించిన సృజన

## మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్వార్థతకు ఉదాహరణ


2

- ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా?
- మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా?
- కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు

## ఏపీకి బిగ్ అలర్ట్, 4 రోజులు దంచుడే- చంద్రబాబు ఆదేశాలు..!!

- రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల పాటు భారీ వర్షాలు
- ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలెర్ట్ చేయాలి
- నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు
- కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం



**అమరావతి :** ఏపీలో మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తాజా అంచనాలు వెల్లడించింది. దీంతో, ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఇప్పటికే పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా అనేక జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వర్షాల పై సమీక్ష చేసారు. మంత్రులు, అధికారులను అప్రమత్తం చేసారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఆదేశాలు

భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4 రోజుల పాటు భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ వెల్లడించటంతో అన్ని ముందస్తుచర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అతి భారీ వర్షాలు ఉండే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం

## అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ సెంటర్

- మెంటార్ స్టార్టప్ కోసం టాటా ఇన్నొవేషన్ హబ్
- స్టార్టప్ ను మెంటార్ చేయనున్న ప్రముఖ బిజినెస్ గ్రూప్స్
- రాష్ట్రంలోని ఐదు జోనల్ సెంటర్లతో హబ్ అనుసంధానం


వివరాలు 2లో..

**అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఓవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే... మరోవైపు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని

# చంద్రబాబు నాకు స్ఫూర్తి..
### ఆయన అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసిన వాళ్లమవుతాం


- చంద్రబాబు అనుభవం ఏపీకి బలమన్న పవన్ కల్యాణ్
- అధికారులు పారదర్శకంగా పని చేయాలని హెచ్చరిక
- చంద్రబాబు నాయకత్వంలో ఏపీకి మంచి రోజులు వచ్చాయని వ్యాఖ్య
- పల్లెల్లో వెలుగులు నిండాలన్న డిప్యూటీ సీఎం



**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ కు ఎంతో బలమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని...

మిగతా 2లో..

## ఆంధ్రప్రదేశ్‌కి వర్ష సూచన..
## తితిదే కీలక నిర్ణయాలు


వివరాలు 2లో..

- రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశం
- శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల: బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది.

# ఫాక్స్‌కాన్ కంపెనీ పనులను పర్యవేక్షించిన సీఎం రేవంత్..



హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్ లో నూతనంగా ఏర్పాటు అవుతున్న ఫాక్స్ కాన్ కంపెనీ పనులను పరిశీలించేందుకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఫాక్స్ కాన్ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, కేఎల్ఆర్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి, మంత్రి కొంగరకలాన్ ఫాక్స్ కాన్ కంపెనీని సందర్శించారు. ఫాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫాక్స్ కాన్ చైర్మన్ యాంగ్ లియూ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల విషయంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఫాక్స్ కాన్ కంపెనీని సీఎం కోరారు.

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి హన్మకొండ - ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట - జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు. పండుగ సమయంలో అధికంగా వసూలు చేశారన్నారు. ఆర్టీసి టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. టిక్కెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ.200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే, హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ.300 ఉంటే, పండుగ సమయంలో చార్జీని రూ.420కు పెంచారన్నారు. "పండుగ సమయంలో కనీసం బస్సుల సంఖ్య పెంచకుండా, టిక్కెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన ముఖ్యమంత్రి గారు?" అంటూ ట్వీట్ చేశారు.

## మరో రెండు విమానాలు, ఒక రైలుకు బాంబు బెదిరింపులు

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** ఎయిరిండియా విమానం తర్వాత ఇండిగోకు చెందిన మరో రెండు విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. ముంబై నుంచి మస్కట్‌కు, జెద్దాకు వెళ్లాల్సిన ఫ్లైట్లకు బాంబు బెదిరింపులు వచ్చాయని దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో ప్రతినిధి ఎక్స్ వేదికగా ప్రకటించారు. "ముంబై నుంచి మస్కట్‌కు వెళ్లాల్సిన ఇండిగో ఫ్లైట్ 6ఈ 1275కి బాంబు బెదిరింపు వచ్చింది. ప్రోటోకాల్ ప్రకారం విమానాన్ని దూరంగా ఉండే ఒక బే ప్రాంతానికి తీసుకెళ్లారు. నిర్వహణ విధానంలోని నిబంధనల ప్రకారం భద్రతా తనిఖీలు వెంటనే మొదలయ్యాయి" అని వివరించారు. మరో ముంబై నుంచి జెద్దా వెళ్తున్న ఇండిగో ఫ్లైట్ 6ఈ 56కు కూడా బాంబు బెదిరింపు వచ్చిందని వెల్లడించారు. కాగా సోమవారం ఉదయం ముంబై-న్యూయార్క్ వెళ్లాల్సిన విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని ఢిల్లీకి మళ్లించిన విషయం తెలిసిందే. 239 మంది ప్రయాణీకులు ఉన్న ఈ విమానాన్ని ఢిల్లీ విమానాశ్రయంలో భద్రంగా ల్యాండింగ్ చేశారు. ఈ ఘటన జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే రెండు ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం గమనార్హం.

రైలుకు బాంబు బెదిరింపు

విమానాల తరహాలోనే అంతకుముందు ముంబై-హౌరా మెయిల్‌ను పేల్చివేస్తామంటూ రైల్వే అధికారులకు బెదిరింపులు వచ్చాయి. టైమర్ బాంబుతో పేల్చివేస్తామని బెదిరించారు. సోమవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఈ బెదిరింపు సందేశం వచ్చింది. దీంతో 12809 ట్రైన్‌ను జల్గావ్ స్టేషన్‌లో ఆపివేశారు. భద్రతా తనిఖీలు చేపట్టారు. అయితే రైలులో ఎలాంటి అనుమానాస్పద వస్తువు లభ్యంకాలేదు. దీంతో రైలు గమ్యస్థానానికి బయలుదేరిందని సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు.

## తెలంగాణలో ఉండేలా... డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయండి క్యాట్‌ను ఆశ్రయించిన అమ్రపాలి

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** తనను తెలంగాణలోనే కొనసాగించాలని, డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ ఆమ్రపాలి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఆమ్రపాలితో పాటు మరో ముగ్గురు అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. ప్రస్తుతం తెలంగాణలో పని చేస్తున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో పని చేస్తున్న సృజన క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ వారు పిటిషన్ దాఖలు చేశారు. తమను తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీప్రసాద్, ఏపీలో కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని సృజన వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వారి పిటిషన్లపై కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ మంగళవారం విచారణ చేపట్టనుంది. ఏపీకి కేటాయించి తెలంగాణలో కొనసాగుతున్న వారిలో ఐఏఎస్ అధికారులు వాణీప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్ ఆమ్రపాలి, ప్రశాంతి, ఐపీఎస్ అధికారులు అంజనీ కుమార్, అభిలాష్ బిస్త్, అభిషేక్ మహంతి ఉన్నారు. తెలంగాణకు కేటాయించి ఏపీలో కొనసాగుతున్న వారిలో ఐఏఎస్ అధికారులు సృజన, శివశంకర్, హరికిరణ్ ఉన్నారు.

## కొండా సురేఖపై కేటీఆర్ పరువు నష్టం కేసు... 18న ఆ నలుగురి వాంగ్మూలం నమోదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పరువునష్టం దావా కేసులో ఈ నెల 18న నాంపల్లి కోర్టు సాక్షుల వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది. కేటీఆర్ పిటిషన్‌పై నాంపల్లి స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు విచారణ జరిపింది. ఈ నెల 18న కేటీఆర్‌తో పాటు నలుగురు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేస్తామని తెలిపింది. పిటిషనర్ కేటీఆర్‌తో పాటు సాక్షులుగా ఉన్న బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, తుల ఉమ వాంగ్మూలాలను నమోదు చేస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి విచారణను 18వ తేదీకి వాయిదా వేసింది. తన పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా కొండా సురేఖ మాట్లాడారంటూ నాంపల్లి కోర్టులో కేటీఆర్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయ లబ్ధి కోసం నిరాధారమైన ఆరోపణలు చేశారని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ సెక్షన్ 356 కింద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను వారం రోజుల్లో క్షమాపణ చెప్పాలని, లేదంటే పరువు నష్టం దావా వేస్తానని అంతకుముందు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. ఇచ్చిన గడువు ముగియడంతో మంత్రిపై పరువు నష్టం దావా వేశారు.

## ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి-ఎందుకంటే..

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ, :** ఈ ఏడాది ప్రతిష్టాత్మక ఆర్థికశాస్త్ర నోబెల్ బహుమతిని ముగ్గురికి సంయుక్తంగా ప్రకటించారు. టర్కీకి చెందిన డారన్ అసెమొగ్లు, అమెరికాకు చెందిన సైమన్ జాన్సన్, జేమ్స్ ఏ రాబిన్సన్ ఈ ఏడాది ఆర్థికశాస్త్రంలో నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు. సంస్థలు ఎలా ఏర్పడతాయి, అలాగే ఎలా శ్రేయస్సును ప్రభావితం చేస్తాయనే అంశంపై వీరు చేసిన పరిశోధనలకు ప్రతిఫలంగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. ఇందులో అసెమొగ్లు, జాన్సన్ ఇద్దరూ మస్సాచుసెట్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాబిన్ సన్ చికాకూ యూనివర్సిటీకి చెందిన వారు. అంతర్జాతీయంగా ఆర్థిక అసమానతలకు గల కారణాలపై వీరు పరిశోధనలు జరిపారు. అలాగే కొన్ని దేశాలు పురోగమిస్తుండగా.. మరికొన్ని అలాగే ఉండిపోవడంపైనా వీరు పరిశోధనలు చేశారు. వీటికి ప్రతిఫలంగా వీరికి నోబెల్ ఆర్థిక శాస్త్ర పురస్కారం లభించింది. యూరోపియన్లు ప్రపంచంలోని పెద్ద భూభాగాలను వలసరాజ్యాలుగా చేసుకున్నప్పుడు, అక్కడి సమాజాలలోని సంస్థలు మారాయని వీరి పరిశోధనలు తేల్చాయి. ఇది కొన్నిసార్లు నాటకీయంగా ఉంటుందని, కానీ ప్రతిచోటా ఒకే విధంగా జరగలేదని అవి తెలిపాయి. చట్టబద్ధమైన పాలన జరగనప్పుడు జనాభాను దోపిడీ చేసే సంస్థలు వృద్ధిని సృష్టించవని ఈ ముగ్గురికి నోబెల్ పురస్కార ప్రకటన సందర్భంగా రాయల్ స్వీడిష్ అకాడమీ తెలిపింది. కొన్ని చోట్ల స్థానిక జనాభాను దోపిడీ చేయడం, వలస వాదుల ప్రయోజనాల కోసం వనరులను వెలికితీయడం లక్ష్యంగా ఈ దోపిడీ సాగినట్లు వీరి పరిశోధనలు తేల్చాయి. మరికొన్నింటిలో యూరోపియన్ వలసదారుల దీర్ఘకాలిక ప్రయోజనం కోసం సమ్మిళిత రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను వారు ఏర్పరిచారని కూడా వీరు తమ అధ్యయనంలో వివరించారు.

## అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ సెంటర్

మొదటి పేజి తరువాయి

మరోవైపు రాష్ట్రాన్ని పారిశ్రామికంగా పరుగులు పెట్టించేందుకు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ను ఏర్పాటు చేయాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. పారిశ్రామిక అభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పై ఈరోజు ఆయన సంబంధిత శాఖల మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టాటా ఇన్నొవేషన్ హబ్ గురించి ప్రకటించారు. ఇన్నొవేషన్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎకోసిస్టమ్, మెంటార్ స్టార్టప్స్ గురించి ఈ హబ్ ను ఏర్పాటు చేస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. ప్రతిదాన్ని ప్రముఖ బిజినెస్ గ్రూప్స్ మెంటార్ చేస్తాయని... డెవలప్ అవుతున్న సెక్టార్లలో టెక్నాలజీ, స్కిల్ డెవలప్ మెంట్ కు కృషి చేస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని ఐదు జోనల్ సెంటర్లతో ఈ హబ్ అనుసంధానమై ఉంటుందని తెలిపారు.

## దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారు..?

దామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్ట్‌కు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు.

గంగోత్రికి ఒక న్యాయం.. మా మూసీ నదికి మరో న్యాయమా..?

గంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్నికేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని "ఎకో సెన్సిటివ్ జోన్"గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. "సోర్స్ అఫ్ ద రివర్"పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెనుప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్ట్‌ను విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం..

మూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మద్యం షాపుల కేటాయింపు చంద్రబాబు పారదర్శకత, నిస్పాక్షికతకు ఉదాహరణ

మొదటి పేజి తరువాయి



**అమరావతి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నూతన మద్యం పాలసీలో భాగంగా లిక్కర్ షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మద్యం షాపులు కేటాయించే డ్రా నేడు ఉదయం నుండి కొనసాగింది. మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 3,396 మద్యం దుకాణాలకు 89,882 మంది దరఖాస్తు చేసుకోగా, డ్రా తీసి షాపులు కేటాయించారు. దీంతో లిక్కర్ షాపుల కేటాయింపుపై, ఏపీ మద్యం పాలసీపై చంద్రబాబును టార్గెట్ చేసి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.

కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు

ప్రభుత్వ పనుల్లో రాజకీయ జోక్యం వద్దని చెప్పిన సీఎం చంద్రబాబు మద్యం సిండికేట్లను అరికట్టడంలో రాజకీయ చోద్యం చూస్తున్నారన్నారు వైఎస్ షర్మిల. ఎక్కడికక్కడే అధికార పార్టీ నాయకులు కుమ్మక్కై సిండికేట్లుగా ఏర్పడి మద్యం షాపులను దక్కించుకున్నారని తెలిసిందని వైఎస్ షర్మిల ఆరోపించారు. కూటమి సిండికేట్లకే 3 వేలకు పైగా మెజారిటీ షాపులు దక్కాయంటే అసలేం జరిగిందో అర్థం చేసుకోవచ్చన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ

మీ పారదర్శకత, నిస్పాక్షికత ఎంత గొప్పగా ఉందో అర్థం అవుతుందని చంద్రబాబును వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల కనుసన్నల్లోనే టెండర్ల ప్రక్రియ సాగిందని షర్మిల విమర్శించారు. సాధారణ ప్రజలకు షాపులు దక్కకుండా రాష్ట్ర వ్యాప్తంగా బెదిరింపులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రాణాలు పోతాయని హెచ్చరికలు చేశారని వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరిస్తే సరిపోతుందా?

కూటమి నేతలకు కాదని పొరపాటున ఎవరికైనా లాటరి చిక్కితే, లైసెన్స్ ఇస్తారా ? లేక 30 శాతం కమీషన్ ఇస్తారా ? లేకుంటే చస్తారా ? అంటూ బెదిరించారని వైఎస్ షర్మిల ఆరోపించారు. మమ్మల్ని కాదని మద్యం ఎలా అమ్ముతారో చూస్తాం అంటూ బహిరంగంగానే సవాళ్లకు పాల్పడ్డారని ఆమె పేర్కొన్నారు. సీఎం గారు! ఏసీ రూముల్లో కూర్చుని హెచ్చరికలు జారీ చేస్తే సరిపోతుందా? చర్యలు ఏవి ? అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.

మీ పాపాల చిట్టాలు బయటపడకుండా ఇలా చేస్తున్నారా?

గత వైసీపీ "only cash" అని గుడిని మింగేస్తే ఇప్పుడు మీరు లింగాన్ని మింగేస్తున్నారు అంటూ చంద్రబాబును టార్గెట్ చేసి సెటైర్లు వేశారు. ప్రైవేటు పేరుతో తక్కువ ధర అని చెప్పి, మద్యం ఏరులై పారించి, వేల కోట్లు దోపిడీకి కూటమి సర్కార్ తెరలేపిందని మండిపడ్డారు. అందుకేనేమో మీ పాపాల చిట్టాలు రేపు బయటపడకుండా ఉండటం కోసం, పాత సర్కారు మద్యం స్కాములోని పాపాలపుట్టలు బద్దలుకాకుండా జాగ్రత్త పడుతు న్నారన్నారు వైఎస్ షర్మిల.

## చంద్రబాబు నాకు స్ఫూర్తి..

మొదటి పేజి తరువాయి




రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎంతో అనుభవం ఉన్న నాయకుడు అవసరమని... చంద్రబాబు వంటి నాయకుడి అనుభవాన్ని వాడుకోకపోతే తప్పు చేసినవాళ్లమవుతామని చెప్పారు. అందుకే టీడీపీతో కలిసి కూటమిగా ఏర్పడ్డామని అన్నారు. ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఎన్నో దెబ్బలు తిన్నామని... తట్టుకుని నిలబడ్డామని చెప్పారు. పరిపాలనలో చంద్రబాబు తనకు స్ఫూర్తి అని అన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో పల్లె పండుగ కార్యక్రమాన్ని పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వాన్ని పదేపదే విమర్శించడం తనకు ఇష్టం ఉండదని ఈ సందర్భంగా పవన్ అన్నారు. ఎంతో పారదర్శకంగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా పారదర్శకతతో పని చేయాలని సూచించారు. ఏ అధికారి అయినా తప్పు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజలంతా బాగుండాలనేదే తమ ఆకాంక్ష అని డిప్యూటీ సీఎం చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు రావాలని, పల్లెల్లో వెలుగులు నిండాలని అన్నారు. ఇవన్నీ జరగాలంటే వైసీపీ ప్రభుత్వం పోవాల్సిన అవసరం ఉందని... ఆ పార్టీని ఓడించేందుకు గట్టిగా కృషి చేశామని చెప్పారు. చంద్రబాబు బలమైన నాయకత్వం వల్ల రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. పరిపాలన వేరు, రాజకీయాలు వేరని చెప్పారు. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు పవన్ శంకుస్థాపన చేశారు. సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రచించామని ఆయన చెప్పారు. అందుబాటులో ఉన్న ఉపాధి నిధులతో బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు కూడా ముందుకొస్తున్నారని చెప్పారు. గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాల ప్రకారం పంచాయతీ పనులు కొనసాగుతాయని అన్నారు. రూ. 4,500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పనులు చేస్తున్నామని చెప్పారు.

## ఏపీకి బిగ్ అలర్ట్, 4 రోజులు దంచుడే- చంద్రబాబు ఆదేశాలు..!!

మొదటి పేజి తరువాయి



చెరువులు, కాలువలు, నీటి వనరుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. అతి భారీ వర్షాలు ఉండే ప్రాంతంలో ప్రజలకు ముందుగా సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రజల మొబైల్ ఫోన్లకు భారీ వర్షాలపై మెసేజ్ ?లు పంపి అలెర్ట్ చేయాలని, చెరువు కట్టల, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వం అప్రమత్తం

వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రెయిన్ ఫాల్ వివరాలను కూడా రియల్ టైంలో అందుబాటులో ఉండాలని సూచించారు. అప్రమత్తతతో ప్రాణ, ఆస్థినష్టం లేకుండా చేయాలన్నారు. కంట్రోల్ రూంల ఏర్పాటుతో ప్రజల వినతులపై వేగంగా స్పందించా లని సూచించారు సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా చెరువులు, రిజర్వాయర్లు నిండేలా ఇరిగేషన్ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు ఉమ్మడి చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

నాలుగు రోజులు వర్షాలు

ప్రస్తుతం నెల్లూరులో 30 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యిందని అధికారులు సీఎంకు వివరించారు. మంగళవారం నుంచి వర్షాల ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలో అవసరమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ సిద్ధంగా పెట్టినట్లు అధికారులు వివరించారు.. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలపై వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షాలు, ఆయా ప్రాంతాల్లో అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై సీఎం సమీక్షించారు.

## ఆంధ్రప్రదేశ్‌కి వర్ష సూచన.. తితిదే కీలక నిర్ణయాలు


మొదటి పేజి తరువాయి



తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. "ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, తితిదే సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలి" అని అధికారులను ఈవో ఆదేశించారు.

## ఏపీ మద్యం టెండర్లలో కమిషన్ ఎంతో తెలుసా ?

### కూటమి పాలనలో 30 శాతం కమీషన్లు




ఏపీలో ఇవాళ నిర్వహించిన మద్యం టెండర్లు పారదర్శకంగా ఉన్నాయని ప్రభుత్వం ఓవైపు కితాబు ఇస్తుంటే.. మరోవైపు విపక్షాలు మాత్రం వాటిలో భారీగా కమిషన్ చేతులు మారిందని ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ముఖ్యంగా మద్యం షాపుల వేలం గడువు పెంపు టీడీపీ నేతలు, సిండికేట్ల కోసమేనంటూ ఆరోపిస్తున్నాయి. ఇదే క్రమంలో వైసీపీ మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మద్యం టెండర్లపై సంచలన ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చాక మద్యం, ఇసుకను అడ్డదారిలో తన వారికి దోచిపెట్టి, వారి జేబులు నింపి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ఆరోపించారు. కూటమి పాలనలో 30 శాతం కమీషన్లు ఇచ్చుకుంటే తప్ప వ్యాపారం చేయలేని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వంలో 43 వేల బెల్ట్ షాపులను మూసేయించి మద్యం వాడకాన్ని తగ్గిస్తే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం తాగమని ప్రోత్సహించి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారని వేణు విమర్శలు గుప్పించారు. చంద్రబాబు తెచ్చిన లిక్కర్, ఇసుక పాలసీలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఆయన తేల్చి చెప్పారు. తమ పార్టీ నాయకులను తప్పుచేయమని తానే ప్రోత్సహించి.. మరలా వారిని కట్టడి చేస్తున్నట్టు చంద్రబాబు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు.

# గీతా కార్మికుడు మరణం తీరని లోటు!!

**పరామర్శించిన గౌడ సంఘం జిల్లా నాయకుడు బి, శ్రీనివాస్ గౌడ్!!**



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండల కేంద్రానికి చెందిన గీతా కార్మికుడు సత్తూరి చంద్రభాస్కర్ గౌడ్ ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ సోమవారం బహదూర్ గూడెం గ్రామంలో చంద్ర భాస్కర్ గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పిస్తూ చంద్ర భాస్కర్ గౌడ్ కుటుంబానికి అండగా ఉంటానని శ్రీనివాస్ గౌడ్ భరోసా కల్పించారు. ఆయన వెంట దొండాయిపల్లి మాజీ సర్పంచ్ అక్కి జనార్దన్ గౌడ్, స్థానిక నాయకులు సత్తూరి నరేందర్ గౌడ్, గురువయ్య గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు. గీతా కార్మికుడు మరణం గౌడ సంఘంలో తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు, గౌడ కులంలోని అనేకమంది పేద ప్రజలు ముఖ్యంగా గీత కార్మికులు వివిధ రకాల కారణాలతోన మరణిస్తున్న సందర్భంగా వనపర్తి గౌడ సంఘం గౌడ కుటుంబాలను ఆదుకుంటూ భరోసా కల్పిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు, గీత కార్మికులు మరణంతో పాటు ఇతర ఏ చిన్న సమస్య వచ్చినా గౌడ కులస్తులను జిల్లా గౌడ సంఘం నాయకుడు శ్రీనివాస్ గౌడ్ స్పందించి ఆదుకోవడం పట్ల జిల్లాలోని వివిధ గౌడ కులస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

# రామవరం లో విమానాశ్రయం ఏర్పాటుకు సన్నాహాలు

**విజయదశమి వేడుకల్లో తెలిపిన.**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలోని పార్కులో విజయదశమి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జమ్మి పూజలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో అంతర్భాగమైన రామవరం శివారు గరీబ్ పేట వెళ్లే మార్గంలో 1000 ఎకరాలలో విమానాశ్రయం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.అదేవిధంగా ఈ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం, స్పోర్ట్స్ కారిడార్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామవరం ప్రాంతాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కీర్తించబడేలా కృషి చేస్తానని ఈ ప్రాంత ప్రజలు తనను మండల ప్రెసిడెంట్ నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు అత్యధిక మెజారిటీ ఇచ్చారన్నారు. రామవరం లోని 7 మున్సిపల్ వార్డులు ,3 ఇంక్లైన్ పంచాయతీ, చుంచుపల్లి పంచాయతీలు కలుపుకొని మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు మాట్లాడుతూ తాను రామవరం ప్రాంతంలో పుట్టిన వాడినేనని ఇక్కడ జరిగే అభివృద్ధిలో తన సహకారం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, టిపిసిసి సభ్యుడు నాగ సీతారాములు, సింగరేణి సివిల్ జిఎం సూర్యనారాయణ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి రమణమూర్తి, సిపిఐ రామవరం బ్రాంచ్ కార్యదర్శి పేయ్యాల రంగారావు, బరిగెల భూపేష్, ఎస్.కె ఫాయూం దాదా, వాకపల్లి హరినాథ్,ఆలయ కమిటీ మరియు జమ్మి నిర్వాహకుడు జూపాక రమేష్, సిరికొండ రాజ్ కుమార్, ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్ , గుత్తుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు కె.ఎన్ రాజశేఖర్ ను అభినందించిన

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రకృతి హరిత దీక్ష లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం వారి స్వగ్రామం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఏఎస్ నీ మర్యాద పూర్వకంగా కలిసి వారిచే మామిడి మొక్కను నాటించిన 114వ మన్ కి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ చే అభినందించ బడిన కె ఎన్ రాజశేఖర్(మొక్కల రాజశేఖర్) ప్రకృతి ప్రేమికుడు.ఈ కార్యక్రమంలో సింగరేణి టీ బీ జీ కే ఎస్ మాజీ అధ్యక్షులు ఆకునూరి కనకరాజు, రిటైర్డ్ ఎన్ టి పి సి సబ్ ఇంజనీర్ ఆకునూరి మల్లికార్జున్, ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులు ఎస్.కె. గౌస్ బాయ్ ,సి పి ఐ సీనియర్ నాయకులు తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ లో పగిడాలకు పెరుగుతున్న క్రేజ్!!

**కల్వకోల్ లో వాలీబాల్ పోటీలు ప్రారంభించిన పగిడాల!!**

**బీసీ నాయకుడుగా బలపడుతున్న పగిడాల!!**



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో స్వర్గీయ బీసీ నాయకుడు సింగోటం గ్రామానికి చెందిన సింగోటం రామన్న స్మారకార్థం నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం బీసీ నాయకుడు ప్రజా డాక్టర్ గా పేరుపొందిన పగిడాల శ్రీనివాసరెడ్డి ప్రారంభోత్సవం చేశారు, కొల్లాపూర్ నియోజక వర్గంలో అంచలంచెలుగా ఎదుగుతున్న బీసీ నాయకుడు సింగోటం రామన్న ఇటీవల దారుణ హత్యకు గురైన నేపథ్యంలో ఆయన స్మారకార్థం ఈ పోటీలు నిర్వహించడం కొల్లాపూర్ బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజులే కాక ఇతర కులస్తులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు, పార్లమెంట్ నియోజకవర్గంలోని



అత్యంత ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం కొల్లాపూర్ ఈ నియోజకవర్గంలో బీసీలు రాజకీయంగా ఎదగలేక పోతున్నారు, ఈ మధ్యకాలంలోనే కొల్లాపూర్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన



ముదిరాజ్ వంశానికి చెందిన కులస్తులు అత్యధిక జనాభా ఉన్నప్పటికీ రాజకీయాలలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి పోతున్నామని ఆ నియోజకవర్గ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గర్వకారణం అని శ్రీనివాసరెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గ బీసీ నాయకులుగా ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న సందర్భంగా ముదిరాజులు ఆయన అడుగుజాడలో నడుస్తూ రాబోయే రోజుల్లో బీసీ రాజ్యాధికారం లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలుస్తుంది,

# తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

**విద్యార్థుల చదువు నష్టపోకుండా ప్రభుత్వం చొరవ చూపాలి**

**యూఎస్ ఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన...**




మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ %డ%పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూ ఎస్ ఫ్ ఐ ) మానుకోట జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతుప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ఫ్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు.అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు. విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయట్లే అని ప్రశ్నించారు.దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే యజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి విద్యార్థులు చదివి నష్టపోకుండా తరగతులు నిర్వహించే విధంగా కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని వీరబాబు హెచ్చరించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మండల అధ్యక్షులు సుజిత్ సురేష్, ప్రణయ్, స్వప్న, లహరి, ప్రియాంక, ఉమా, సంధ్య, కరిష్మా, తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంటలో వింత ఘటన!!

# పడక విప్పిన నాగుపాము !!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం చింతకుంట గ్రామంలో సోమవారం గ్రామ సమీపంలో ఉన్న శివమ్మ అనే మహిళా రైతు ఈరోజు తన పొలం దగ్గర పొలంలో మినుములు విత్తడానికి ట్రాక్టర్ డ్రైవర్ కోట్ల రాముడితోన పొలంలో భూమి దున్నుతున్న సమయంలో టాక్టర్ దగ్గరకు ఒక పెద్ద నాగుపాము వచ్చి పడగ విప్పుకొని నిలబడి పెద్ద పెద్ద శబ్దాలతోనా బుసలు కొడుతుండగా పాము ను చూసిన శివమ్మ ఒక్కసారిగా భయం ఆందోళనకు గురైన ఆమె ట్రాక్టర్ డ్రైవర్ కోట్ల






రాములు కి ట్రాక్టర్ను వెనక్కి తీసుకోవాలని చెప్పింది వెంటనే ట్రాక్టర్ ని వెనక్కి తీస్తుండగా ట్రాక్టర్ ఎటు వెళ్తే అటుగా నాగుపాము రావడం అందరిని కలసి వేసింది, ఇలా 40 నిమిషాల పాటు ట్రాక్టర్ దగ్గరనే ఉన్న నాగుపాము శివమ్మ వెంటనే గ్రామ యువకుడైన పరమేష్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చింది, పరమేష్ వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ కి సమాచారం చేరవేయగా ఆయన హుటా హుటిన వనపర్తి నుంచి చింతకుంట గ్రామానికి చెందిన శివమ్మ పొలం దగ్గరికి చేరుకొని ట్రాక్టరు ముందర పెద్ద పడగ విప్పుకొని ఉన్ననాగుపామును గమనించిన కృష్ణ సాగర్ ట్రాక్టర్ ని వెనక్కి తీయాలని ట్రాక్టర్ డ్రైవర్, కోట్ల రాముని కోరగా వెనక్కి తీసుకున్న క్రమంలో కూడా నాగుపాము ట్రాక్టర్ టైర్ల జాడలు వెంట ట్రాక్టర్ వైపుకు పోవడం జరిగిందని, కృష్ణ సాగర్ వెంటనే నాగుపాము ను చాకచక్యంగా బంధించారు, ఈ విషయం పైన కృష్ణసాగర్ మాట్లాడుతూ పాములు ఎక్కువగా ఆకలితో ఉన్నప్పుడు మనుషులను కానీ శబ్దాలను కానీ గ్రహించిన పెద్దగా పట్టించుకోకుండా ఆహారం పైనే ఎక్కువ దృష్టి పెట్టి ఆహారం కొరకు వెతుకుతా ఉంటాయి ఇందులో భాగంగానే ఈరోజు శివమ్మ ట్రాక్టర్ దునిస్తున్న క్రమంలో రంధ్రాల నుంచి ఎలుకలు బయటికి రావడంతో మనుషులు ఉన్న పెద్దగా పట్టించుకోకుండా ఆహారం కొరకు వెతకడం జరిగిందని తెలిపారు, ఈ ఘటన వనపర్తి జిల్లాలోనే కాక ఇతర జిల్లాల్లో కూడా సంచలనం సృష్టించింది, పడక విప్పిన కోడి నాగుపాము చింతకుంట గ్రామంలో ఈ విధంగా వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ ముందు పడకవిప్పి కనిపించిన దృశ్యం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది, నాగుపాము తన పుట్టిన చిన్న పిల్లలను గుడ్లను చంపడానికి ప్రయత్నిస్తున్న సందర్భంలో ఈ విధంగా చేసినట్లు స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ అంటున్నారు,

# పాఠశాలల అభివృద్ధికి ఎన్ ఆర్ ఐ 10 లక్షలు విరాళం !!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో గల ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధి కోసం పది లక్షల విరాళం అందజేస్తున్నట్లు యాపర్ల గ్రామ వాస్తవ్యుడు, ఎన్ ఆర్ ఐ సూదిరెడ్డీ శ్రీహరి రెడ్డి ప్రకటించారు. పెబ్బేరు మండలంలోని యాపర్ల కు దసరా పండగ కోసం వచ్చిన ఆయనను హై స్కూల్ హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్ యాపర్ల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ దాదాపు





నలభై ఐదు సంవత్సరాల కిందట తమ గ్రామంలో నిర్మించి పాఠశాల శిథిలావస్థకు చేరడం చాలా బాధ కలిగించిందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఒక పూర్వ విద్యార్థిగా దీనితో పాటు ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా పటిష్ట నిర్మాణం చేపట్టడానికి , విద్యార్థుల ఉపాధ్యాయుల బోధనా అవసరాల సామాగ్రి కొనుగోలు కోసం నావంతుగా సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటికే హై స్కూల్ లో దాదాపు మూడు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు శ్రీహరి రెడ్డి




చెప్పారు.రెండు పాఠశాలలకు సంబంధించి అభివృద్ధి పనులు,సామాగ్రి కొనుగోలు దశల వారిగా కొనసాగించాలని హెడ్మాస్టర్ లను కోరారు.విద్యార్థుల గూర్చి ఆయన మాట్లాడుతూ చెడు లవ్యసనాలకు లోను కాకుండా గొప్పగా చదువు కోవాలని హితవు పలికారు.ఈ విద్యా సంవత్సరం పదవ,ఏడవ తరగతిలో మొదటి మార్కులు సాధించే వారికోసం ముందుగానే గోల్డ్ క్రైన్స్



అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో లైబ్రరీ గదిని గ్రామ పెద్ద సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఇదే గ్రామానికి చెందిన దాతలు సూగూరు సత్యనారాయణ పదవ తరగతి పిల్లలు చదువుకోవడానికి స్టడి చైర్లు అందించగా, ముంత శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులందరికీ రెండు జతల ఏక రూప దుస్తులను ప్రకటించారు.గ్రామస్తులైన విజయ కుమార్ పదివేలు, డా.యాదగిరి ఐదు వేల రూపాయలు గ్రంథాలయ పుస్తకాలకు అందజేశారు.గ్రామ వినాయక యువజన సంఘం వారు పదహైదు వేల రూపాయలు ప్రకటించారు.దాతలను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్,ఉపాధ్యాయులు మైనోద్దీన్, ఈశ్వర్ రెడ్డి,శ్రీధర్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎస్.నరేందర్ రెడ్డి,విక్రమ్ గౌడ్,గోకారి,ఆర్ డి ఎస్ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్,గాయకుడు ఎం. ఎ సత్తార్,స్వరాజ్యం బాబు రెడ్డి, బైరోజు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇచ్చిన

**సేవాలాల్ సేన జాతీయ నాయకులు ఇస్లావత్ లక్ష్మణ్, ధరావత్ ప్రేమ్చంద్.**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఈరోజు జరగవలసిన ఎస్పీ ఆఫీసు ముట్టడి నీ, విరమించుకొని ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్




నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి కప్ -2024 లో భాగంగా టార్చ్ రిలే ర్యాలీ

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్:ముఖ్యమంత్రి కప్పు 2024 లో భాగంగా ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నుండి టార్చ్ రిలే ర్యాలీ అక్టోబర్ 03 వ తేదీ ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ ర్యాలీ 33 జిల్లాలలో పర్యటిస్తూ ములుగు జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మంగళవారం అక్టోబర్ 15 న ప్రవేశించడం జరుగుతుంది. ఈ టార్చ్ ర్యాలీకి ఆహ్వానం పలుకుతూ మంగళవారం రోజున ఉదయం 6 గంటలకు కొత్తగూడెం సెంట్రల్ పార్క్ నుండి ప్రకాశం స్టేడియం వరకు టార్చ్ రిలే ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లా లోని అధికారులు, పీఈటీలు, పీడీలు, అన్ని క్రీడా సంఘాలు, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థులు, యువజన సంఘాలు, ఎన్సిసి/ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ యొక్క ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరణ



మరిపెడ (గౌతమ్ న్యూస్): మరిపెడ సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరించారు. తొర్రుర్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీ పై మరిపెడ సబ్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు. సోమవారం ఏఈ పావని కి జైనింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు. ఆయన వెంట ఐ ఎన్ టి యూ సి డివిజన్ కార్యదర్శి వీరసోములు, స్వామి,రెడ్డి, రాష్ట్ర నాయకులు సికిందర్, సైదులు, మరిపెడ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.


## నేడు జరిగే "సిఎం కప్" క్రీడా జ్యోతి రన్ లో క్రీడాకారులు అధిక సంఖ్య లో పాల్గొనాలి

### జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠతమకంగా నిర్వహిస్తున్న "సిఎం కప్" క్రీడా సంబరాలలో భాగం గా నేడు అక్టోబర్ 15 న జరిగే "సిఎం కప్" క్రీడా జ్యోతి ర్యాలీ బద్రాద్రి కొత్తగుడెం జిల్లా కు ఉదయం 7 గంటలకు సెంట్రల్ పార్క్ కు చేరుకుంటుందని అక్కడ నుండి ప్రారంబయిన క్రీడా జ్యోతి రన్ ఎం జి రోడ్ నుండి ప్రకాశం స్టేడియం కు చేరుకుంటుందని కావున ఈ రన్ లో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా లొని అన్ని క్రీడాసంఘాల అధ్యక్షులు , కార్యదర్శులు ,క్రిడాకారులు ,క్రీడాభిమానులు అధిక సంఖ్యలో ఫల్గుని తమ క్రీడాస్ఫూర్తి ని చాటి ఈ రన్ ను జయప్రదం చేయాలనీ బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ కొరారు.

## భూక్యా సాగర్ నాయక్ కేసులో బాధ్యులను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన డిమాండ్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సేవాలాల్ సేన ఈరోజు ఎస్పీ ఆఫీసు ముట్టడిని విరమించి, ఎస్పీ కి వినతిపత్రం అందించారు. భూక్యా సాగర్ నాయక్ మరణానికి బాధ్యులను కఠినంగా శిక్షించాల్సిందిగా, కుటుంబానికి ?50 లక్షల ఎక్స్రేషియా, భార్యకు గ్రూప్-2 ఉద్యోగం, పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగర్ నాయక్ వాంగ్మూలంలో ప్రస్తావించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన నాయకులు లక్ష్మణ్ నాయక్, ప్రేమ్చంద్ నాయక్, ఇతరులు పేర్కొన్నారు.

## అణగారిన వర్గాల సేనాని 'సాయిబాబా'

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అనగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి సాయిబాబా అని, ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరనిలోటని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయి బాబా మృతిపై ఆదివారం ఆయన స్పందిస్తూ సాయిబాబాది సాధారణ మృతికాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు. 90శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని, అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతిచెందారన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడాడని, వికలాంగులకు, దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు అండగా, వారి హక్కులకోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని, ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొమిరెడ్డి రాములు



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శమూర్తి, నేటి సమకాలీన రాజకీయాలకు దార్శనికుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు స్మారకార్థం శనివారం విజయదశమి రోజున ఆయన పేరు మీద పట్టణంలోని ఎస్సారె-స్పీకి వెళ్లే దారిని శ్రీ కొమిరెడ్డి రాములు మార్గంగా నామకరణం చేయడంతో పాటు వెంకటరావుపేటలోని కాలనీకి శ్రీ కొమిరెడ్డి రాములు కాలనీగ నామకరణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్ తో పాటు ప్రముఖ పట్టణ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, పట్టణ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, పట్టణ వార్డు కౌన్సిలర్స్ యామ రాజయ్య, ఎండి షాకీర్, సీనియర్ న్యాయవాది, నాయకులు అబ్దుల్ హఫీజ్, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, ఎండి రైసొద్దిన్, మహిళ నాయకురాలు తేలు లక్ష్మి, తేలు నరేష్, సాయిలు, పెంట ప్రణయ్ పల్లికొండ ప్రవీణ్, బర్ల వంశీ, పొన్నాల యల్లేష్, పాపేష్, నాగరాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## దేవి నవరాత్రి వేడుకలు అబ్బుగూడెం గ్రామంలో వైభవంగా నిర్వహించారు

### చివరి రోజు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి మాతగా దర్శనమిచ్చింది
### అమ్మవారి శోభాయాత్రలో అలరించిన కోలాట బృంద ఆటపాటలు
### ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు













అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 13 (గౌతమ్ న్యూస్ ):-దేవి నవరాత్రులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అన్నపురెడ్డిపల్లి మండలం అబ్బుగూడెం గ్రామంలోని ఎస్టి కాలనీ పాత బజార్లో నిర్వహించిన దేవీ నవరాత్రులు ఉత్సవాల్లో చివరి రోజైన ఆదివారం నాడు అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి మాత రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మ వారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వచనం పొందారు. తొమ్మిది రోజులపాటు జరిగిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో కమిటీ సభ్యులు సమాక్షంలో వేలం పాటలు నిర్వహించారు. అమ్మవారి చీరను 2516 రూపాయలుకు గ్రామస్థుడు బేతి కళ్యాణ్ పాడుకున్నారు. కలశం చెంబును 1516 రూపాయలుకు పోతిని శేష పాడారు. అమ్మవారి చేతిలో ఉన్న నూట ఒక్క రూపాయిను పొడిచేటి నరసింహ చారి 816 రూపాయలుకు దక్కించుకున్నారు. అనంతరం సంధ్యాకాలం సమయంలో కోలాటలు ఆటపాటలతో అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు. ఆమ్మవారిని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి సాగనంపామని. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగిందని. వేడుకలకు గ్రామస్థులు సహకరించారని. అమ్మవారి శోభాయాత్ర నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ స్టేషన్ సెబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్. పోలీస్ సిబ్బందిచే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారని. దుర్గా దేవి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గోన్న భక్తులందరికీ, పోలీస్ శాఖకు కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## 200 మంది మహిళా సోదరీ మణులతో దుర్గామాత ప్రత్యేక పూజ

### గడప గడపకి పులిహోర, పులిహోర దాత చిలువేరు సమ్మి గౌడ్









మానుకోట జిల్లా ప్రతినిది(గౌతమ్ న్యూస్): శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు. మానుకోట జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి 10 వ సంవత్సర ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా భవాని మాతా కుంకుమార్చనపూజకు హాజరై 200 మంది మహిళా సోదరీమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిధి చిలువేరు సమ్మయ్య గౌడ్ అమ్మవారి నవరాత్రి ఉత్సవాళ్ళో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను, కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతిలో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానంలో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కుంకుమార్చన పూజలలో వీరితోపాటు ఉప్పరపల్లి వాస్తవ్యులు, భచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య-శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్, సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్, యనాల అశోక్, రతన్, మెండే రాకేష్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా గోర్ మళవో భారీ బహిరంగ సభ



మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): లక్షలాది మందితో నవంబర్ 24, 25 న తెలంగాణ సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సందర్భంగా, మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కరపత్రా ఆవిష్కరణ గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బొడా హరిలాల్ నాయక్, పిలుపు మేరకు బానోతు సురేష్ నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షుడు ఈ కార్యక్రమ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేసి వారి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోర్ బంజారాలు పుట్టుకతోనే నాయక్ లు అని గోర్ జాతి ఐక్యత చటుకోవాల్సిన అవసరం ఎంతో వుందని, గోర్ నాయకుల రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు. అన్ని రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు ఈ సభకు హాజరు అవుతున్నారు, కాబట్టి తెలంగాణలోని యావత్ గోర్ బంజారాలు ఈ సభకు తరలిరావాలని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నవంబర్ 24, 25, తారీఖున జరుగుతున్న, సేవలాల్ మహారాజ్ మహా బోగ్ గోర్ మలావ్ కి ప్రతి ఒక్క ఇంటి నుంచి కొంత బియ్యం శక్తి మేరకు కొంత డబ్బు పప్పు జరుగుతున్న, 20 రాష్ట్రాల గోర్ బంజారా లు మన తెలంగాణకి చుట్టం లాగా వస్తున్నారు. జాగ్రత్తగా ఏలాంటి ఇబ్బంది కలగకుండా చిత్తశుద్ధితో తిరిగి పంపించాల్సిన, అవసరం తెలంగాణ గోర్ ప్రజల మీద ఉంది ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ముందుకు రావాలి, ఈ బహిరంగ సభను జయప్రదం, చేయాలని మా పూర్తి మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కావున ఈ మానుకోట జిల్లా నుండి అతి భారీగా గోర్ బంజారా ప్రజలు తరలి సంగారెడ్డి లో జరుగుతున్న, గోర్ సమ్మేళనం జయప్రదం చేసి గోర్ బంజారాల తాకత్ చూపెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ లక్ష్మణ్ నాయక్, వార్డు కౌన్సిలర్లు భూక్య శీను నాయక్, హరి నాయక్, గుగులోతు రాంజీ నాయక్, బానోత్ బిక్కు నాయక్, భూక్య సోమ్లా నాయక్, గోర్ సేన జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్, గోర్ సేన నాయకులు బాణోత్ బాబురావు నాయక్, గూగులోత్ మోతిలాల్ నాయక్, లావుడియా సాగర్ నాయక్, బోడ వీరన్న నాయక్, లావుడియా హరిలాల్ నాయక్, నవీన్ నాయక్, రాజేష్ నాయక్, సాయి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి విద్యార్థులు చదువు నష్టపోకుండా ప్రభుత్వం చొరవ చూపాలి

### యూఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ



తాండూర్ (గౌతమ్ న్యూస్): పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ – పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) వికారాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని లివారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభ

## జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘం... ఉపాధ్యక్షులుగా.. కాముని శ్రీనివాస్

### కార్యవర్గ సభ్యులుగా.. సైదులు





గార్ల (గౌతమ్ న్యూస్): గార్ల జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఉపాధ్యక్షులుగా కాముని శ్రీనివాస్ ( రెడ్డి) కార్యవర్గ సభ్యునిగా భానోత్ సైదులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల పరిధి కృష్ణతారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో సభ్యులు ఇరువురిని ఎన్నుకున్నారు. ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జిల్లా కార్యవర్గంలో ఇరువురికి మండలం నుంచి చోటు లభించడం ముదాహం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ సంఘ పురోగతికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సంఘసమావేశాలలో, కార్యక్రమాలలో క్రియ శీలకంగా శ్రేణితోపాటు పాల్గొంటామన్నారు. తమపై విశ్వాసంతో నమ్మకంతో ఎంపిక చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి దుర్గాప్రసాద్ కార్యదర్శి భానోత్ శ్రీరామ్, రావూరి ప్రశాంత్ నాయకులు జంజిరాల భాస్కర్ వంగూరి అశోక్ బి ప్రశాంత్ వీరన్న వీర నాయక్ రమేష్ నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరావుపేట విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులుగా తోట రవి





ఖానాపురం (గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలోని విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ (అన్ని యువజన సంఘాల ) ఆధ్వర్యంలో నూతన కమిటీని నేడు ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గ్రామ ప్రజలు,గ్రామ యువత,విద్యావంతులు అందరూ పాల్గొన్నారు 2024-25 దసరా సంవత్సరానికి గాను అధ్యక్షులుగా తోట రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తోట రవి మాట్లాడుతూ విల్లేజ్ డెవలప్మెంట్ సొసైటీ అనేది గ్రామంలోని అన్ని యువజన సంఘాల ఆధ్వర్యంలో స్థాపించి, స్థాపించిన గత 5 సంవత్సరాలు గ్రామ అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. అందులో ప్రధానంగా రెండు ప్రభుత్వ పాఠశాలలకు 5 లక్షల రూపాయలతో మౌలిక వసతుల కల్పన , 5 లక్షల రూపాయలతో గ్రామంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు, తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు ఆడ పిల్లల భవిష్యత్తు కోసం 3.50 లక్షల రూపాయలను పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్, 7.50 లక్షల రూపాయలతో గ్రామానికి శవం శివునితో సమానం అనే నినాధంతో స్వర్గారోహన వాహన కొనుగోలు చేసి కనీస రుసుముతో అంతిమ యాత్ర సౌకర్యాన్ని అందించడం కార్యక్రమాలతో పాటు రక్త దాన శిబిరాల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు గ్రామ యువజన సంఘాల సహకారంతో గ్రామ యువత చేయూతతో చేయడం జరిగింది అని తెలిపారు. గ్రామంలోని ప్రజలు,యువత మరియు గ్రామం మీద ప్రేమ ఉండి బయట ఉన్న విద్యావంతులు అందరూ కలసి విరాళాలు అందించటం వలనే ఇలాంటి కార్యక్రమాలు చెయ్యటం సాధ్యమైందని తెలిపారు. సభాధ్యక్షులు మాదరాజు వెంకన్న మాట్లాడుతూ సొసైటీ అన్ని కార్యక్రమాలలో ఎటువంటి ఆటుపోట్లు గాని,లోపాలు గాని లేకుండా స్వచ్ఛందగా పని చేసిన తోట రవి పనిని, కష్టాన్ని, నిజాయితీని గుర్తించిన గ్రామ విద్యావంతులు, యువత, ప్రజలు వారిని అధ్యక్షులుగా ఎన్నుకోవడం భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు తీసుకొని గ్రామ అభివృద్ధి కోసం వాటిని విజయం దిశగా ముందుకు తీసుకెళ్తారాని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ

### ఉపాధ్యక్షులుగా

జినుకల అశోక్, అలువాల కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా,కొండా సురేందర్,,సహాయ కార్యదర్శిలు గా చేపూరి ప్రశాంత్,అలువాల అనిల్, కోశాధికారి గా బండి సాంబరాజు

### గౌరవ అధ్యక్షులుగా

చెంచలకృష్ణ, కత్తాలవెంకన్న, బైరగొనిసుధాకర్, కూసకుమార స్వామి

### సలహదారులుగా

డా. బెల్లయ్య నాయక్,పేరాల సతీష్ చంద్ర,వల్లే శ్రీశైలం,మద్రాజు వెంకన్న,బలగురి విజకర్ రావు,గోనె రవీందర్,కోరె కుమారస్వామి, చెంచాల లక్ష్మీ నారాయణ,లొంక అశోక్, యార ప్రశాంత్, సిరికొండ అనిల్,తాళ్లపెల్లి శ్రీనివాస్,నద్దునూరి కోటయ్య, పోతరాజు చంద్రమోహన్ కార్యనిర్వహక సభ్యులుగా గ్రామంలోని అన్నియువజనసంఘాల బాధ్యులతో కూడిన కమిటీ నియ మించబడ్డారు వారిలో కోరె సుధాకర్, గాజె కుమారస్వామి, లెంకలపెల్లి రవి, సింగిరెడ్డి విజేందర్,ముంజాల సంజీవ,అనుముల సంపత్,బెల్లి యాకస్వామి,పెరుమాండ్ల శ్రీనాథ్,బోడ దేవేందర్, అలువాల మదన్,వల్లే నర్సయ్య,కెల్లపు విష్ణుమూర్తి, వెన్ను పూర్ణచందర్,పోతరాజు కరుణాకర్,కొనుకటి రాజు, లెంకలపెల్లి రవి,కన్నెబొయిన చిరంజీవి,గాలి కుమార్,బత్తిని ఉమేష్ ఉన్నారు

### అలాగే సభ్యులుగా

తోట శ్రీకాంత్, అలువాల బాబు, లెంకలపెల్లి రాకేశ్,కొనుకటి మహిపల్,అలువాల బువన్,అలువాల సంపత్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు విద్యా వంతులు,యువత పాల్గొని గత కమిటీ చేసిన గ్రామం కోసం చేసిన సేవలను కొనియాడారు.

## పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



సైదాపూర్ (గౌతమ్ న్యూస్ )అక్టోబర్ 14: సైదాపూర్ మండలంలో అన్ని గ్రామాలలో పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు అక్టోబర్ 15 వ తేది నుండి నంవంబర్ 14 వరకు ఉచితంగా వేయబడునని,పాడి పశు వులు ఉన్న రైతులందరు తమ పాడి పశువులకు (ఆవులు, బర్రెలు, ఎద్దులు, లేగలు,దూడలు ) మీ యొక్క ఊరిలో టీకాలు వేయించుకొగలరని మండల పశువైద్యాధికారి డా,, సిహెచ్ విఘేందర్ రావు తెలిపారు.కార్యాక్రమంలో పశావైద్య సిబ్బంది, గోపాల మిత్రులు మరియు పశు మిత్రులు పాల్గొనవలసిందిగా తెలియపరిచారు.ఆనంతరం వివిధ గ్రామాలలో నిర్వహించే తేదీలను వివరించారు 15 వెంకేపల్లి,16న సైదాపూర్,17న దుద్దేనపల్లి,18న జాగిర్పల్లి,19న వెన్నంపల్లి,21న అరెపల్లి, అస్మన్నపల్లి, 22న సోమారం,23న రాంచంద్రపూర్, 24,25న ఎక్లాస్పూర్,26న గణపూర్, 28న వెంకటేశ్వర్లపల్లి, 29,30న ఆకునూర్, 1న సర్వాయిపేట, 2న పెర్కపల్లి, గొల్లగూడెం, 4న, రాయికల్, 6న రాయికల్ తండా 7న గోడిశాల,నల్లరామయపల్లి, 8న రాములపల్లి,9న బొమ్మకల్, 11న గుజ్జులపల్లి,12న ఎల్లంపల్లి, 13న ఎలబోతారం, అమ్మనగుర్తి, గుండ్లపల్లి, తేదీలలో ఉచిత టీకాలు చేయడం జరుగుతుందని పాడి రైతులు సర్వినియోగ పరుచుకోగలరని తెలియజేశారు.

## కేజీబీవీలో ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ!!

**జిల్లా సెక్టోరియల్ అధికారి సుబ లక్ష్మి వెల్లడి!!**



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని వివిధ మండల కేంద్రాల్లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ఖాళీగా ఉన్న ఏఎన్ఎం మరియు కంప్యూటర్ ఆపరేటర్ అకౌంటెంట్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కేజీబీవీ విద్యాలయాల సెక్టోరియల్ అధికారి సుబలక్ష్మి తెలిపారు, వనపర్తి జిల్లా పరిధిలో నాలుగు ఏఎన్ఎం పోస్టులు మూడు అకౌంటెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తున్నట్లు ఆమె తెలిపారు, ఏఎన్ఎం పోస్టులు జిల్లాలోని పెద్దమందడి ,రేవల్లి, ఖిల్లా గణపురం, అమరచింత కస్తూబా గాంధీ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని అదే విధంగా అకౌంటెంట్ పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయని జిల్లాలోని రేవల్లి, ఆత్మకూర్, పెద్దమందడి కేజీబీవీ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని ఆమెకి తెలిపారు, అకౌంటెంట్ పోస్ట్ కు డిగ్రీ బీకాం అర్హతతో పాటు పై అర్హతలు ఎం కామ్ చదివిన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు, అదేవిధంగా ఏఎన్ఎం పోస్టులకు ఇంటర్మీడియట్ ఏఎన్ఎం సర్టిఫికెట్ కలిగి ఉండాలని అర్హతలు కలిగిన మహిళ అభ్యర్థులు ఈనెల 15 నుంచి 21 వరకు దరఖాస్తులను జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు, తాత్కాలిక పద్ధతిలో ఈ నియామకాలు ఉంటాయని ఆమె తెలిపారు, మిగతా వివరాలకు సంబంధిత కేజీబీవీ వెబ్సైట్ సంప్రదించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి సుబలక్ష్మి తెలిపారు,

## ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
## శ్రీ కనకదుర్గదేవి ఆలయ కమిటీ సభ్యులు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని శ్రీ కోదండ రామాలయం యందు నిర్వహించిన అక్టోబర్ 3 నుండి 14 వరకు శ్రీ కనకదుర్గ దేవి శరణవరాత్రి మహోత్సవములు ఘన విజయవంతం చేసిన,వేద మంత్రాలతో,అమ్మవారి ప్రత్యేక పూజలు చేసిన ఆచార్యులు శ్రీరంగం అజయ్ సాయి చక్రి సోదరుడు శ్రీరంగం విజయ్ సాయి చక్రి, కి, అమ్మవారి కార్యక్రమాలకు, ముఖ్య అతిధిగ వచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య కి, పోలీస్ సిబ్బందికి, పంచాయతీ సిబ్బందికి విద్యుత్ సిబ్బందికి మండల మీడియా మిత్రులకు, కళాబృందానికి, ముఖ్య నాయకులకు యావత్ భక్తులందరికీ దుర్గాదేవి ఉత్సవాల్లో ఘనంగా నిర్వహించుటకు సహకరించిన గ్రామస్తులకు మరియు వివిధ సిబ్బందికి ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇలాంటి ఉత్సవాలు మరెన్నో జరుపుకోవాలని ప్రతి ఒక్క అవసరం ఉంటుందని గోలియా తండ మాజీ సర్పంచ్ బోడ నిరోషా-మంగీలాల్ తెలియజేశారు.

## జర్నలిస్టు సంఘం నేత కల్లోజి శ్రీనివాస్ కు మాతృ వియోగం

**నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్ళొజి శ్రీనివాస్ తల్లి కళ్ళొజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రపురంకు కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## నూతన విద్యావిధానాన్ని అమలు చేయాలి : తపస్



దుబ్బాక ఆర్.సి(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యాలయంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని, నూతన విద్యా విధానం వలన కళలకు చేతివృత్తులకు ప్రాధాన్యత నిస్తుందని, అనుభవ పూర్వక అభ్యాసనం, విద్యార్థుల్లో విమర్శనాత్మక ఆలోచన పెరుగుతుందని, మాతృభాషకు ప్రాంతీయ భాషలకు నూతన విద్యా విధానం ప్రాధాన్యత ఇస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, రాజేశ్వర్, సిద్ధిరాములు, నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, సంతోష్,మహేష్, లక్ష్మీనారాయణ,సతీష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జాబ్ పోర్టల్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క




హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఏర్పాటు చేసింది. దివ్యాంగులు ఆఫీసర్ల చుట్టూ తిరిగే పనిలేకుండా నేరుగా జాబ్ పోర్టల్ లో అప్లై చేసుకుంటే చాలని, వారి అర్హతను బట్టి ఉద్యోగం ఉంటుందని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుభవార్త చెప్పారు. ఈ మేరకు సచివాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో తెలం గాణ వికలాంగుల జాబ్ పోర్టల్ ను ఆవిష్కరించారు. మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్ లో పదిమందికి అపాయిం ట్మెంట్ ఆర్డర్లు అందజేశారు.ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ఉపాధి రంగాల్లో దివ్యాం గులకు అవకాశాలు తక్కువ అన్నారు. ఇతర వర్గాల వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవ రోధాలు ఎదుర్కొవలసి ఉంటుందన్నారు. శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదన్నారు. పోషకాహార లోపం, ప్రమా దం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుంద న్నారు. అందుకే వాళ్లకి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆన్లైన్ జాబ్ పోర్టల్ ను ప్రారంభిస్తున్నా మని తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని తెలిపారు. ఇక దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవ సరం లేదని, ఆన్లైన్ జాబ్ పోర్టల్ లో రిజిస్టర్ చేసు కుంటేచాలని అన్నారు.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. అందుకోసమే పోర్టల్ లో అందుబాటులోకి తెచ్చామన్నారు. సంక్షేమ నిధుల్లో ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తు న్నామన్నారు. ప్రజా ప్రభు త్వం కచ్చితంగా మీ సమ స్యలను పరిష్కరిస్తుంది అన్నారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ డైరెక్టర్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాం గులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ను మంత్రి సీతక్క అందించారు. హెల్ప్ లైన్ అడ్మినిస్ట్రేటర్ గా సుహా సిని, ఐటీ సూపర్వైజర్ గా ఎం లక్ష్మి, కాల్ ఆపరేటర్లు గా మామిడి లావణ్య,కే లలిత, పార్వతమ్మ నాగలక్ష్మి రజిత తదిత రులు అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలియజేశారు

## నేతాజీ గురుకులం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఖానాపురం (గౌతమ్ న్యూస్): ఖానాపురం మండల కేంద్రంలోని నేతాజీ గురుకుల విద్యాలయం లో చదువుకున్న ఎస్.ఎస్.సి 2003 - 2004 బ్యాచ్ 20 సంవత్సరాల అపూర్వ కలయిక , పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం - 2024 ఆదివారం రోజున ఘనంగా జరుపుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాల చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ , గురువులు మాకు అందించిన విద్యాబుద్ధుల గురించి , మిత్రులందరు చర్చించుకుంటూ ఆనందంగా గడపడం జరిగింది. ఎవరికి ఏ కష్టం వచ్చినా మేమున్నామని మనోధైర్యాన్ని కల్పిస్తున్న మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. అనంతరం మాకు విద్యను అందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చు. విద్య అనే జ్ఞానాన్ని ఎవరు దొంగిలించలేరు. మనిషి జీవనశైలి , సమాజంలో ఆరోగ్యం , ఎక్కువగా మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి , వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన నేతాజీ గురుకుల విద్యాలయం స్థాపకులు సుబ్బారావు , ప్రస్తుతం ప్రధానోపాధ్యాయులు నాయుడు , ఉపాధ్యాయులు మోషయ్య ,రాములు , 2003 - 2004 ఎస్.ఎస్.సి బ్యాచ్ మిత్రులు రామకృష్ణ ,శివ నరేష్ , మనోహర్ , బాలరాజు , దేవేందర్ , సుధీర్ , పరమేశ్వర్ , రమేష్ సదానందం, నగేష్ ,సంపత్ ,రాజు , ఐలేష్ మోహనకృష్ణ , శివరాం , శివ కుమార్ ,శ్రీనివాస్ , భరత్ ,సురేష్ , అశోక్ , రవి ,ఎజాస్ , మదర్ , భాస్కర్ , రాజ్ కుమార్, ఎల్లస్వామి, హిమబిందు , పద్మావతి , అరుణ, శ్రీలత , స్వాతి , సంధ్య , సృజన , స్రవంతి ,మల్లికాంబ , సుమలత , నిరోష , అనిత , మంగమ్మ , సరోజన ,, రాధిక, హేమ, రాజమణి ,రాణి ,స్వప్న ,ముంతాజ్ , అభేద , సరిత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




నర్సంపేట(గౌతమ్ న్యూస్): నర్సంపేట మండలం భాంజీపేట హైస్కూల్ నందు 2007-2008 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు మరియు అప్పటి ఉపాధ్యాయులు, విద్యకమిటీ చేసిర్మన్ గోపు మమత ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం అప్పటి ప్రధానోపాధ్యాయులు కోడెం ఈశ్వర మూర్తి ( రిటైర్డ్ పీ.జీ.హెచ్ఎం ) అధ్యక్షతన జరిగింది. దాదాపుగా 16 సంవత్సరాల కిందట విద్యాభ్యాసాన్ని కొనసాగించి ఎస్ఎస్సి ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులంతా కలిసి వారి పూర్వజ్ఞాపకాలు వారికి పాఠశాల తో మరియు ఉపాధ్యాయుల తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.గత విద్యార్థి దశ నుంచి వారి వైవాహిక జీవితం, ఆలనా పాలనా, విద్యాభ్యాసాలు,వారి జీవితంలో నేలదొక్కుకున్న విధానం తదితర అంశాలు ఒకరినొకరు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాగిత యాకయ్య,కుంచారపు రాంరెడ్డి, మహమ్మద్ మస్తాన్ ,అంకేశ్వరపు కుమారస్వామి , రాపాల అశోక్, అంబిరరూ సోమయ్య, ,విద్యార్థులు రాజేందర్ ,ఆలీ ,బి. అనిల్ సుమన్, నాగరాజు,ఎం. అనిల్ ,రాజు ,సందీప్, మధుకర్, భాస్కర్, మానస ,నవత ,సునీత, కల్పన ,రజిత ,లావణ్య, సలేంద్ర, మమత, దివ్యశ్రీ, అనూష ,తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హనుమకొండ (గౌతమ్ న్యూస్): వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని కేంద్ర బొగ్గు గనులు, మైన్స్ శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సోమవారం దర్శనం చేసుకున్నారు. భద్రకాళి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆర్డీవో వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఆలయానికి వచ్చిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అధికారులు ఘన స్వాగతం పలకగా, పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు కేంద్రమంత్రికి ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆలయ పూజారులు ఆలయ వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేష భారతి, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం...



జనగామ(గౌతమ్ న్యూస్): ప్రజల అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 17దరఖాస్తులను స్వీకరించారు. జనగామ మున్సిపల్ పరిధిలోని సాయి నగర్ కు చెందిన అల్ల అనిత తాను ఒంటరిగా జీవిస్తున్నానని, అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని దరఖాస్తు అందించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కి చెందిన నర్సోజి తన దరఖాస్తు అందిస్తూ, నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని తనకు తెల్ల కార్డు మంజూరు చేయాలని, పెన్షన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు గిర్నిగడ్డకు చెందిన నిరుపేదలు ఆర్. కోటేశ్వర్, ఆర్. భాస్కర్ లు తాము రేకుల ఇంటిలో నివసిస్తున్నామని, ఇంటిపైన చింత చెట్టు కొమ్మలు ఉండటంతో కోతులు ఇబ్బందికి గురి చేస్తున్నాయని, తమ సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు. పట్టణంలోని మున్సిపల్ రోడ్డులో నివసిస్తున్న దివ్యాంగుడు పత్తిపాక దినేష్ తనకు 45 శాతం వికలాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని జీవనోపాధికి పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు ఇచ్చారు. అలాగే సాయి నగర్ కి చెందిన ఒంటరి మహిళ బండి లక్ష్మి తాను దరఖాస్తు అందిస్తూ తనకు భర్త లేకపోవడంతో ఒంటరిగా జీవిస్తున్నానని పెన్షన్ మంజూరుకు దరఖాస్తు చేసుకున్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉందని చర్యలు తీసుకోవాలంటూ పలువురు దరఖాస్తులు అందించారు. ప్రజల నుండి వచ్చిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు జారీ చేస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్ డే లో జడ్పీ సీఈవో సరిత, డి ఆర్ డి ఓ వసంత, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రజావాణి పిటిషన్లు త్వరగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి , జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి గార్లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడమైనది. ప్రజావాణి కి మొత్తం 58 దరఖాస్తులు రాగా, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ పరిష్కరించ గలిగిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, పరిష్కరించేందుకు వీలుగాని దరఖాస్తులను సంబంధిత దరఖాస్తుదారులకు వివరించి చెప్పే ప్రయత్నం చేయాల్సిందిగా జిల్లా అధికారులకు సూచించారు. ప్రజావాణి వేదికగా భానోత్ వీరన్న, నెక్కొండ మండలం దరఖాస్తుదారుడు ధరణి కరెక్షన్ నిమిత్తం దరఖాస్తు రాగా, పరిష్కరించేందుకు ధరణి ఆపరేటర్ చక్రధరకి పురమాయించగా వారు వెంటనే పరిష్కరించడం జరిగింది. అందుకు దరఖాస్తుదారుడు జిల్లా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారం లోగా కాటన్, ప్యాడి కొనుగోలు కేంద్రాల ను ప్రారంభించుట ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి ప్రారంభించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో కంటే ఈ సారి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసేందుకు వేరు వేరు కౌంటర్లు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తులలో ఎక్కువ మొత్తంగా రెవెన్యూ శాఖ కి సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు అదేశించడమైనది. ఎంజీఎం, సి కేయం, ఏనుమాముల మార్కెట్ యార్డులలో ఇంద్ర మహిళా క్యాంటీన్ ఏర్పాటుకి లీడ్ బ్యాంక్ మేనేజర్, జి .యం ఇండస్ట్రీస్, డిఆర్డిఓ పిడి గార్లబ్ సమన్వయంతో మహిళా సంఘాలకు చేయూతనిచ్చేదిశగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్, వరంగల్ తాసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్ , కలెక్టరేట్ సూపర్డెంట్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటరమణ, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ,మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర స్కిల్ యూనివర్సిటీకి రతన్ టాటా పేరు..



**న్యూఢిల్లీ,:** రతన్ టాటా చిరస్మరణీయంగా నిలిచిపోవాలని మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్య, నైపుణ్యాభివృద్ధికి రతన్ టాటా చేసిన కృషిని గుర్తించే లక్ష్యంతో మహారాష్ట్ర రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం పేరును "రతన్ టాటా మహారాష్ట్ర స్టేట్ స్కిల్స్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ"గా మార్చనున్నట్లు సోమవారం ప్రకటించింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీయల్ అవార్డులను రతన్ టాటా పేరుతో ఇవ్వాలని నిర్ణయించడంతో రతన్ టాటాకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్నను ఇవ్వాలని కోరిన సంగతి తెలిసిందే. ఇందుకు కోసం మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది కూడా అనారోగ్యంతో బాధపడుతున్న రతన్ టాటా అక్టోబర్ 9న రాత్రి ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో కన్నుమూశారు. దేశం యావత్ ఆయనకు నివాళులు అర్పించింది. "టాటా గ్రూప్‌నే కాకుండా మన దేశం స్వరూపాన్ని కూడా తీర్చిదిద్దడానికి రతన్ టాటా కృషి చేశారు. ఆయన అసాధారణమైన నాయకుడు, మిస్టర్ రతన్ నావల్ టాటాకు మేము వీడ్కోలు పలుకుతున్నాము" అని టాటా సన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. టాటాను సత్కరించేందుకు, పారిశ్రామికవేత్త రతన్ టాటా అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. మధ్య తరగతి ప్రజల కలలను సాకారం చేయడానికి రతన్ టాటా 2015లో నానో కారును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే ఈ కారు ధర రూ.లక్ష మాత్రమే. రతన్ టాటా సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌ను స్థాపించి తన కంపెనీల ద్వారా వచ్చిన లాభాలలో 60 నుంచి 65 శాతం దాతృత్వ ప్రయోజనాల కోసం రతన్ టాటా విరాళంగా ఇచ్చి గొప్ప మానవత వాదిగా పేరు పొందారు. రతన్ టాటా కూడా ఓఆరఆర్ అప్రోచ్ రోడ్డుకు ఆయన పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించి తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ట్వీట్ చేశారు. "2008లో గుజరాత్‌కు నానో కార్ల ప్రాజెక్ట్‌తో నష్టం వచ్చింది. దీంతో అప్పటి సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి రతన్ టాటాకు లేఖ రాశారు. లేఖకు బదులుగా.. హైదరాబాదు కోసం తన మనసులో ఏదో పెద్దది ఉందని, ఆ విధంగా ఆదిభట్లలో సికోర్స్కి హెలికాప్టర్ ప్రాజెక్ట్ పుట్టిందని, టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ యాంకర్ పరిశ్రమకు కృతజ్ఞతలు తెలుపుతూ నేడు గ్లోబల్ ఏరోస్పేస్ క్లస్టర్‌గా మారిందని ఆయన బదులిచ్చారు. ఆయన ORR వద్ద అభివృద్ధి కారణమయ్యాడు. ఓఆర్ఆర్ నుంచి ఆదిభట్ల వరకు ఉన్న అప్రోచ్ రోడ్డుకు రతన్ టాటా మార్గ్ అని పేరు పెట్టే అవకాశాన్ని పరిశీలించడం రతన్ టాటాకు ఘన నివాళిగా భావిస్తున్నాము " అని శ్రీధర్ బాబు ట్వీట్ చేశారు.

## ఉద్ధవ్ థాకరేకు అస్వస్థత.. రిలయన్స్ ఆస్పత్రికి తరలింపు



**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే అస్వస్థతకు గురయ్యారు. ముంబైలోని రిలయన్స్ ఆస్పత్రిలో చేరారు. ఉద్ధవ్ థాకరే గుండెకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయను యాంజియోగ్రఫీ నిర్వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. సోమవారం ఉదయం 8 గంటలకు ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. గుండె ధమనుల్లో ఇబ్బందులు తలెత్తినట్లు తెలుస్తోంది. ఈ కారణంతో ఆయనకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. వైద్యులు గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆస్పత్రిలో చేరికపై మరిన్ని వార్తలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ వారమే మహారాష్ట్ర ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్ధవ్ థాకరే ఆస్పత్రిలో చేరడం ఆయన అభిమానులను, కార్యకర్తలను ఆందోళనకు గురిచేస్తోంది.

## వామపక్ష సామాజిక ఐక్యతను బలోపేతం చేద్దాం

### ఈనెల 17నుంచి 31వరకు అమరజీవి మద్దికాయల ఓంకార్ గారి 16వ వర్ధంతి కార్యక్రమాలు

### ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



నర్సంపేట**(గౌతమ్ న్యూస్):** వామపక్ష సామాజిక ఉద్యమాలను బలోపేతం చేసే దిశలో కార్యకర్తలు కృషి చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాధగోని రవి మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ప్రమాదం పెరిగిందని అట్టడుగు వర్గాల ఉన్న సామాజిక తరగతులకు పెను ప్రమాదం పొంచి ఉన్నదని రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయకుండా పెట్టుబడుదారులకు కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టే విధానాలకు పాల్పడుతున్నారని ఉచిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే ప్రజా ఉద్యమాలను వ్యక్తులను అణిచి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దోపిడి విధానాలను నిరసిస్తూ సామాజిక అనుచవేతకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు వామపక్ష సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు కదిలి ప్రజా ఉద్యమాలను పెంపొందించే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమంలో పీడిత పక్షాల ప్రజా గొంతుక ఎంసిపిఐ(యు) వ్యవస్థాపక నేత అమరజీవి అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా వర్తమాన రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అంశంపై తమ స్థాయిలో చర్చనీయాంశం చేయాలని గ్రామస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు ప్రారంభ సూచికగా ఈనెల 17న మచ్చాపురం లోని ఓంకార్ గారి 150 ఫీట్ల స్థూపం దగ్గర వర్ధంతి సభ నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య కుసుంబ బాబూరావు వంగల రాగసుధ జిల్లా నాయకులు మహమ్మద్ రాజా సాహెబ్ కొత్తకొండ రాజమౌళి కేశెట్టి సదానందం గాజుల వెంకటయ్య అప్పనపురి నర్సయ్య దామ సాంబయ్య లతోపాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు

ఖానాపురం**(గౌతమ్ న్యూస్):** ఖానాపురం మండలం మనుబోతులగడ్డ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రఘుపతి తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం... మనుబోతులగడ్డ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన ప్రాథమిక సమాచారం మేరకు పోలీసు సిబ్బందితో వెళ్ళగా అక్కడ పేకాట ఆడుతూ మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన గుర్రం సదయ్య, వల్లెపు చంద్రయ్య,బీసు రవి ఎస్ కె. జాఫర్ లు పట్టుబడ్డారన్నారు.వారి వద్ద నుండి రూ. 7650 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు.

## గ్యార్మీ షరిఫ్ (జెండ పండుగ) సందర్భంగా మహబూబాబాద్ అహ్లే సున్నతుల్ జమాత్ కమీటి ఆద్వర్యంలో మహ అన్నదానం కార్యక్రమం











**(గౌతమ్ న్యూస్):** గ్యార్మీ షరిఫ్ (జెండ పండుగ) సందర్భంగా మహబూబాబాద్ అహ్లే సున్నతుల్ జమాత్ కమీటి ఆద్వర్యంలో మహ అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. జేండను స్వర్గీయ షేక్ అలీ ఇంటి నుంచి పట్టణ పుర వీధుల్లో ఊరిగింపుతో పాత బజార్ లోనీ గౌసియా మాసిద్ వద్ద ఉన్న జెండా గద్దె వద్ద ఫాతిహ కార్యక్రమం నిర్వహించారు అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు మహ్మద్ అహ్మద్ రిజ్వీ మరియు షేఖ్ ఇమ్రాన్ మరియు మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ నాయకులు కుల గణనను స్వాగతిస్తారా



దశాబ్దాల కాలంగా అన్ని రంగాల్లో తీవ్ర అసమానతలు ...అణచివేతలను ఎదుర్కుంటున్న బీసీలకు కుల గణన చేపట్టి సమాన అవకాశాలు కల్పించాలని భావించడం నేరమా?... అవుననే అంటున్నారు మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. ఇటీవల మహారాష్ట్రలో మాట్లాడుతూ కాంగ్రెస్ వాదులు అర్బన్ నక్సల్స్... దేశ విచ్ఛినకారులు అంటూ పరోక్షంగా రాహుల్ గాంధీని విమర్శించారు. తాజాగా హర్యానా ఎన్నికల్లో బీజేపీ మూడోసారి విజయం సాధించడంతో... కుల గణనతో దేశంలో చిచ్చు పెడుతున్న కాంగ్రెస్‌కు ఇక్కడి ఓటర్లు ఎంట్రీ ఇవ్వలేదంటూ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీన్నిబట్టి బీసీ కుల గణనను మోడీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మరోసారి స్పష్టమైంది. కులగణనపై దాటివేత దోరణి అవలంభించినట్లయితే ఖచ్చితంగా తెలంగాణ బీజేపీ బీసీలకు వ్యతిరేకమే అని తేలిపోతుంది. దాన్నిబట్టి ఇక్కడి బీసీలు బీజేపీకి అనుకూలంగా ఉండాలో, దూరమవ్వాలో తేల్చుకుంటారు. కాబట్టి తెలంగాణ బీజేపీ నేతలూ.. మీ వైఖరిని స్పష్టం చేయండి. గత కొన్నేళు_గా దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలంటూ బీసీ సంఘాల నాయకులు.. ప్రధాన రాజకీయ పార్టీల ప్రముఖులు డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం కుల గణనను చేపట్టలేదు. నిజానికి ప్రతీ పదేళ్లకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంటుంది. 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. దీంతో ఈ పదమూడేళ్లలో ఎంత జనాభా పెరిగింది? అందులో మతాల వారీగా...కులాల వారీగా ఉన్న జనాభా ఎంత? ఆయా కులాలు వర్గాల వారీగా సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులు ఎట్లా ఉన్నాయి? అనే అంశాలు తేలాలంటే జనగణనను కుల గణనతో చేపడితే పూర్తి సమాచారం తెలుస్తుంది.

### కుల గణన కష్టమేనా?

ఓ పక్క తానే ఓ పెద్ద బీసీని అని చెప్పుకునే మోడీ ఈ దేశంలో 56 నుంచి 60 శాతంగా అత్యధిక జనాభా కలిగిన బీసీల విషయంలో ఎందుకు వ్యతిరేకంగా ఉన్నారు? అంటే మోడీ బీసీ కాదా? కుల గణనను వ్యతిరేకిస్తున్న ఆయనపై ప్రజలకు ఇదే అనుమానం వస్తుంది. అనుమానాలేంది.. ఆయన గానుగ ద్వారా నూనె తీసే కులానికి చెందిన వారు. గుజరాత్‌లో మోడీ కులం ఆధిపత్య జాబితాలో ఉండేది. ఆ తరువాత అక్కడి ప్రభుత్వం మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చడం జరిగింది. మోడీని బీసీ జాబితాలో చేర్చడం కూడా ఒక పెద్ద ప్లాన్‌గా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఒక ఆధిపత్య కులాన్ని బీసీ జాబితాలో ఎందుకు చేర్చారు? అనేదే మొదటి ప్రశ్న. సరే చేర్చారు అనుకుందాం. చేర్చిన తరువాత బీసీగా చెప్పుకునే మోడీ ప్రధాని అయిన తరువాత బీసీలకు వ్యతిరేకంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తీసుకురావడంలో అర్థం ఏంటి? ఆ తరువాత కుల గణన చేపట్టమన్నా పెడచెవిన పెట్టడానికి కారణం ఏమిటి? కుల గణన చేపడతామన్న రాహుల్ గాంధీని దేశ విచ్ఛినకారిగా విమర్శించడం ఏమిటి వీటన్నింటికీ సమాధానం 1990లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ మండల్ కమిషన్ ఇచ్చిన నివేదికను వీపీ సింగ్ ప్రభుత్వం అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎల్. కె అద్వాని చేపట్టిన రథయాత్రకు మోడీ దగ్గరుండి ఏర్పాట్లు చేయడమే కాకుండా.. ఆ రథయాత్రలో పాల్గొనడం. దీన్నిబట్టి మోడీ మొదటి నుండి ఆర్ఎస్ఎస్ ఐడియాలాజీతో బీసీలకు వ్యతిరేకంగా కొనసాగుతున్నారని అర్థం చేసుకోవచ్చు. బీసీ కుల గణన చేపట్టి రిజర్వేషన్ల పరిమితిని తొలగిస్తామని రాహుల్ గాంధీ గత పార్లమెంటు ఎన్నికలతో పాటు.. తాజాగా జరిగిన ఎన్నికల ప్రచారంలోనూ ప్రకటించారు. రాహుల్ ప్రకటనను మోడీ ప్రతీసారీ వ్యతిరేకిస్తూ వస్తున్నారు. కాబట్టి మోడీ ఉన్నంత వరకూ జాతీయ స్థాయిలో కుల గణన జరగదనేది క్లియర్‌గా తేలిపోయింది.


### రాష్ట్ర బీజేపీ నాయకుల వైఖరి ఏంటి?

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో భాగంగా అసెంబ్లీలో కుల గణనపై తీర్మాణం చేసింది. కుల గణన చేపట్టేందుకు వీలుగా బీసీ కమిషన్‌కు కొత్త కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రివర్గ ఉప సంఘం కూడా కులగణనను హైకోర్టు ఆదేశాల మేరకు డిసెంబరు 9లోపు పూర్తి చేయాలని... దానికి అవసరమైన విధి విధానాలను బీసీ కమిషన్‌కు పంపింది. మరి బీసీల అనుకూల పార్టీ మాది అని చెప్పుకునే రాష్ట్ర బీజేపీ నేతలు రాష్ట్రంలో బీసీ కుల గణనపై తమ వైఖరిని స్పష్టం చేయాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కుల గణను వ్యతిరేకిస్తున్నందున, మన రాష్ట్రానికి చెందిన ఆ పార్టీ నాయకులు కూడా ఆయన అడుగు జాడల్లోనే నడుస్తారా? ప్రస్తుతానికి మోడీని కాదని వారు కుల గణనకు మద్దతు ఇచ్చే అవకాశమే లేదు. పైకి మాత్రం ఓట్ల కోసం మాది బీసీలకు మద్దతు ఇచ్చే పార్టీ అని చెప్పుకుంటారు.

### బీసీలు ఎదగకూడదా?

నిజానికి బీజేపీ మొదటి నుండి హిందూ నినాదంతో ఓట్లు పొందడంపైనే దృష్టి పెట్టింది. ఆ ఎజెండాతోనే ఆ పార్టీ మనగలుగుతుంది. బీజేపీ నేతల దృష్టిలో బీసీలు హిందువులు కాదనేది వారి విధానాలను బట్టి స్పష్టమవుతోంది. ఒకవేళ బీసీలూ హిందువుల్లో భాగమే అని అనుకుంటే.. మరి బీసీలు విద్యా, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగకూడదా? అనేది ప్రశ్న. ఖచ్చితంగా ఎదగాలని అనుకుంటే ప్రస్తుతం బీసీల జనాభా ఎంత?... వారి సామాజిక పరిస్థితి ఏమిటి? అని తేలితేనే కదా? మీరెట్లాగూ కుల గణన చేపట్టరు, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనను స్వాగతిస్తారా?.. వ్యతిరేకిస్తారా? తేల్చాల్సిన అవసరం ఉంది. ఒకవేళ కులగణనపై దాటివేత దోరణి అవలంభించినట్లయితే ఖచ్చితంగా తెలంగాణ బీజేపీ బీసీలకు వ్యతిరేకమే అని తేలిపోతుంది. దాన్నిబట్టి ఇక్కడి బీసీలు బీజేపీకి అనుకూలంగా ఉండాలో, దూరమవ్వాలో తేల్చుకుంటారు. కాబట్టి తెలంగాణ బీజేపీ నేతలూ మీ వైఖరిని స్పష్టం చేయండి.

## ఈ జాప్యం...విద్యార్థులకు శాపం



ప్రతీ పేద విద్యార్థికీ ఉత్తమమైన విద్యను అందించడం.. ప్రతీ పేద, మధ్యతరగతి విద్యార్థుల లక్ష్యాలకు ఆర్థికంగా అండగా ఉండి వారిని ఉన్నత స్థానాల్లో ఉంచడమే లక్ష్యంగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంటు ఉపకార వేతనాన్ని ప్రవేశపెట్టారు. ఇంటర్మీడియట్ స్థాయి విద్యను అభ్యసించలేని స్థాయి నుంచి... నేడు ఐఐటి, ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ విద్యను సులువుగా విద్యార్థులు అభ్యసిస్తున్నారంటే కారణం ఫీజు రీయింబర్స్‌మెంటు ఉపకారమే కారణం. ఆ పథకం గానీ ఆనాడు ప్రవేశపెట్టి ఉండకపోతే ఈనాడు ఎవరూ ఇంత పెద్ద సాహసం చేసే వారు కాదు. కానీ ప్రస్తుతం అదే ఫీజు రీయింబర్స్‌మెంటు విద్యార్థులను చిదిమేస్తున్నది. కళాశాలల్లో చేరిన విద్యార్థులకు సకాలంలో రీయింబర్స్‌మెంటు రాకపోవడంతో తిప్పలు పడక తప్పడం లేదు. దీంతో డిగ్రీ, ఆపై చదువులకు వెళ్లాలంటే ఆర్థిక భారంగా మారిందనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెజారిటీ విద్యార్థులు డిగ్రీ ఆపై విద్యను అభ్యసించడానికి కచ్చితంగా ప్రైవేటు కళాశాలలను ఆశ్రయించక తప్పదు. అటు ఇంజనీరింగ్‌లో చేరాలన్నా ప్రైవేటు కళాశాలలే పెద్ద దిక్కుగా మారాయి. అయితే, ఆ కళశాలల్లో చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు రాకపోవడం శాపంగా మారింది. సంవత్సరాల తరబడి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఉపకార వేతనాలు అందడం లేదు. అయినప్పటికీ ఆయా ప్రైవేటు కళాశాలలు విద్యార్థులను తిప్పలు పెట్టలేక వారు అప్పుల్లో కూరుకుపోతున్నా కళాశాలలను నడిపించక తప్పని పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ విద్యార్థులకు సుమారుగా ప్రభుత్వం రూ. 6500 కోట్ల వరకు ఫీజు రీయింబర్స్‌మెంటు కింద అందించాల్సి ఉంటుంది. దీంతో అటు కళాశాలల యాజమాన్యం, ఇటు విద్యార్థులు తిప్పలు పడక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి.

### విద్యను విస్మరిస్తే భవిష్యత్తు శూన్యం

విభజన అనంతరం తెలంగాణలో ఉపకారవేతనాలు రెగ్యులర్‌గా అందకపోవడంతో వేలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర మానసిక ఇబ్బందులకు గురవుతున్నారు. తమ చదువులు పూర్తయినా కళాశాలలకు ఉపకార వేతనాలు అందకపోవడంతో కళాశాలలు వారి సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. కారణం వారికి అందించాల్సిన ఉపకార వేతనం అందకపోవడమే. దీంతో విద్యార్థులు చేసేదేమి లేక అక్కడే ఆగిపోయి ఉన్నత చదువులకు ముందుకు సాగని దయనీయ స్థితిలు దాపురించాయి. ముఖ్యంగా గ్రామీణ, మధ్యతరగతి వారికి ప్రైవేటు కళాశాలలే దిక్కవుతున్నాయి. కారణం ఉన్నత చదువులు చదివే వారి సంఖ్య పెరగడం.. ప్రభుత్వ కళాశాలలు తక్కువగా ఉండడం. దీంతో ప్రభుత్వ కళాశాలల్లో అవకాశం దొరకని వారు ప్రైవేటు కళాశాలల్లో ఉపకార సాయంతో చదువులు సాగించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని చేరుతున్నారు. ప్రైవేటు కళాశాలల్లో చదివి పార్లమెంటులో ప్రసంగానికి ఎంపికైన విద్యార్థులు ఉన్నారంటే వారు అందిస్తున్న విద్యా నాణ్యత స్పష్టం అవుతుంది.

### ఉపకారవేతనాలు అందడం లేదు

ప్రభుత్వ కళాశాలలకు ఏ మాత్రం తగ్గకుండా మౌలిక వసతులూ కల్పించడం, బోధన కోసం, అధ్యయనం కోసం ప్రయోగశాలలు వంటి వాటితో విద్యార్థులకు లోపం లేకుండా తరగతులు అందిస్తున్నారు. అటువంటి ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు కళాశాలలను నడపడమూ పెద్ద సవాల్ మారింది. అన్ని రకాల నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందిస్తున్నప్పటికీ బకాయిలు ఇవ్వకపోవడంతో అటు విద్యార్థుల నుంచి మరీ ఇబ్బందులకు గురి చేయక తిప్పలు పడే పరిస్థితులు నెలకొన్నాయి. మామూలు డిగ్రీ స్థాయి నుంచి వృత్తి విద్యా కోర్సులు బీఎస్సీ నర్సింగ్, అగ్రికల్చర్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వంటి చదువులన్నీ ప్రైవేటు మీదనే ఆధారపడవలసి వస్తుంది. దీంతో విద్యార్థుల ఉన్నత చదువుకు ఉన్న ఏకైక అంశం ఉపకార వేతనం మీద చదువుకునే అవకాశం. అటువంటి విద్యార్థులకు సరైన సమయంలో ఉపకార వేతనాలు అందించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని మారినా ... పేదోడి ఉన్నత చదువుపై నిర్లక్ష్యం మాత్రం తగ్గడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం సమీక్షించి ఉపకార వేతనాలు విడుదల చేసి .. విద్యార్థులకు వ్యథలు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

### రీయింబర్స్‌మెంటు రాకపోతే సర్టిఫికెట్లు ఇవ్వం

ప్రస్తుతం ఆయా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు తమ సర్టిఫికెట్లు ఇవ్వడానికి అక్కడక్కడ కళాశాలలు నిరాకరిస్తున్నాయి. దీంతో చేసేదేమీ లేక అప్పులు చేయక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తుంది. ఈ సమయంలో అభ్యర్థి నమోదు చేసుకోవాలంటే సర్టిఫికెట్లు కావాల్సి ఉంటుంది. కళాశాలలు తప్పనిసరిగా పూర్తిగా బకాయిలు చెల్లిస్తేనే ఇస్తామంటుండడంతో ఏం చేయాలో తోచని స్థితిలో ఉన్నారు. ఈ మధ్య బీఎస్సీ నర్సింగ్ ఉద్యోగాల నియామకం కోసం నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. అప్పటికి కోర్సు పూర్తయిన విద్యార్థులకు ఇంకా ఫీజు రీయింబర్స్‌మెంటు రాకపోవడంతో సర్టిఫికెట్లు ఇవ్వడానికి చాలా కళాశాలలు నిరాకరించాయి. దీంతో లక్షలు అప్పులు చేసి ఫీజు బకాయిలు చెల్లించి తెచ్చుకొని ఉద్యోగ నియామకం కోసం దరఖాస్తు చేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. సకాలంలో విద్యార్థులకు వెంట వెంటనే ఉపకార వేతనాలు చెల్లిస్తే వారి ఉన్నత విద్యకు మెరుగైన అవకాశాలు కల్పించిన వారవుతారు. అలా కాకుండా ఇదే నిర్లక్ష్యం కొనసాగిస్తే .. ఉపకార వేతనాల మీద ఆధారపడి చదువుకుందామనుకునే విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అయ్యే పరిస్థితులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే పూర్తి స్థాయిలో విద్యార్థుల ఉపకార వేతనాలు అందించి వారి మెరుగైన భవిష్యత్తుకు ఆటంకం లేకుండా చూడాల్సిన అవసరం ఉంది.

## జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో చుక్కెదురు..



హైదరాబాద్: ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు రంగారెడ్డి జిల్లా కోర్టు లో చుక్కెదురు అయ్యింది. బెయిల్‌పై తనను విడుదల చేయాలంటూ జానీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. బాధితురాలిని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడిన కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం, బెదిరింపు కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే తనకు నేషనల్ అవార్డు వచ్చిందని, అక్టోబర్ 8న అవార్డు తీసుకునేందుకు బెయిల్ ఇవ్వాలని ఆయన ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు అక్టోబర్ 6నుంచి 10వరకు జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే లైంగిక ఆరోపణల నేపథ్యంలో జానీకి అవార్డును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా ఆయన మళ్లీ తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ(సోమవారం) విచారణ చేపట్టిన రంగారెడ్డి కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సాక్షులను ప్రభావితం చేస్తారని నార్సింగి పోలీసుల వాదనతో ఏకీభవించింది. అలాగే ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని ప్రతివాదుల వాదన మేరకు దాన్ని రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చంచల్ గూడ జైలులో జానీ మాస్టర్ ఉన్నారు.

## ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం



అమరావతి,: భారీ వర్ష సూచనతో ప్రభుత్వం అలెర్ట్ అయింది. భారీ వర్షాల వల్ల ఇబ్బందులు రాకుండా ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నిమ్మల తెలిపారు. ప్రాజెక్టుల్లో ఇన్ ఫ్లోస్ మీద ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. సోమశిల రిజర్వాయరుకు గతంలో రానన్ని ఇన్ ఫ్లోస్ వస్తున్నాయి. ముందుగానే చెరువులు, వాగులు, రిజర్వాయర్లు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ఇటీవల కాలంలో ఫ్లాష్ ఫ్లడ్స్ వస్తున్నాయి. ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చినా ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, సత్యసాయి, కర్నూలు, కడప వంటి జిల్లాల్లో వాగుల్లో ఇన్ ఫ్లోస్ పరిశీలిస్తున్నాం. వాగుల క్యాచ్మెంట్ ఏరియాల్లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు ఉంటాయని అంచనా. ఆర్టీజీఎస్ సహకారంతో నిరంతర పర్యవేక్షణ చేయనున్నాం. ఇంకా కొన్ని జలాశయాల్లో నీరు నింపలేని పరిస్థితి. గత వైసీపీ పాపం రాష్ట్రాన్ని పీడిస్తోంది. పెన్నా బేసిన్లోని రిజర్వాయర్లల్లో నీటిని నింపలేకపోతున్నాం. గత ఐదేళ్లల్లో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా రిజర్వాయర్లల్లో నీటిని నింపే ప్రయత్నం చేస్తున్నాం. ఏపీలోని రిజర్వాయర్లల్లో మొత్తంగా 760 టీఎంసీల కెపాసిటీతో నీటిని నిల్వ చేయొచ్చు. ప్రస్తుతం 680 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగాం. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. వరదలు, వర్షపు నీటిని ఒడిసి పట్టేలా చర్యలు తీసుకుంటాం అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

## సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదగాలి!!




హైదరాబాద్: సినీ పరిశ్రమను తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున గౌరవిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ సినీ అవార్డుల కమిటీ మొదటి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సినీ పరిశ్రమ దేశంలోనే కాదు ప్రపంచంలో శాసించే స్థాయికి ఎదగాలని అన్నారు. సినీ పరిశ్రమకు ఏ సమస్య ఉన్నా వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి మీ అందరితో చెప్పాలని కోరినట్టు వివరించారు. సినీ పరిశ్రమల అవార్డుల విషయానికొస్తే నంది అవార్డులు ఒక పండుగల నిర్వహించేవారు, రాష్ట్ర విభజన తర్వాత ఎందుకో గత ప్రభుత్వం ఈ అంశాన్ని పట్టించుకోలేదు అన్నారు. తెలంగాణ అంటేనే సాంస్కృతిక జీవనం. తెలంగాణ అంటేనే ఆట, పాట.. ఇక్కడ బాధ వచ్చిన సంతోషం వచ్చినా పాట ద్వారా వ్యక్త పరుస్తాము అని వివరించారు. తెలంగాణ సంస్కృతి చాలా గొప్పది అందర్నీ అక్కున చేర్చుకొని, ప్రేమించే సంస్కృతి మన రాష్ట్రంలో ఉంటుంది అన్నారు. అసమానతలు, వైరుధ్యాల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్నారు అని వివరించారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ సమాజాన్ని తెలంగాణ రాష్ట్ర సాధనకు సమాయత్తం చేసి నడిపించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని డిప్యూటీ సీఎం అన్నారు. గద్దర్ ఒక లెజెండ్, ఒక శతాబ్ద కాలంలో ఆయన లాంటి వ్యక్తి పుడతారని నేను అనుకోవడం లేదని, ప్రపంచంలోని అన్ని సమస్యలపై ఆయన ప్రజలను పాటలతో కదిలించాలని తెలిపారు. తెలంగాణ ఆట, పాటను ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణలో ఏ గ్రామంలో చూసిన గద్దర్ లాగే పాడాలని ప్రయత్నిస్తుంటారు, ఆయనను అనుకరిస్తుంటారు తెలంగాణ మొత్తానికి గద్దర్ ప్రతిరూపమని తెలిపారు. అడవి, సినిమా, మానవులు, రాజ్యాంగం అన్నిట్లో గద్దర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. గద్దర్ మొదట విప్లవోద్యమ బాటలో అడవి బాట పట్టిన కాలక్రమమైన దేశంలోని అన్ని సమస్యలకు భారత రాజ్యాంగమే పరిష్కారమని భావించి దాన్ని ఆయన విస్తృతంగా ప్రచారం చేశారని వివరించారు. అన్ని అంశాలు పరిశీలించే రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ పేరిట సినిమా అవార్డులు ఇవ్వాలని నిర్ణయించిందని కమిటీ సభ్యులకు వివరించారు. అన్ని అవార్డుల తరహాలోనే అన్ని రంగాలకు గద్దర్ అవార్డులు ఇచ్చుకోవచ్చని తెలిపారు. సినీ పరిశ్రమలో అందర్నీ గౌరవించుకోవాలి, ప్రతి అవార్డు గొప్పగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుందని తెలిపారు. గద్దర్ అవార్డుల కార్యక్రమం గొప్ప పండుగలా జరగాలి, ఏ తేదీన జరపాలనేది కమిటీ నిర్ణయం తీసుకోవాలని కోరారు. గద్దర్ ను అత్యంత ప్రీతిపాత్రమైన వ్యక్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిందని తెలిపారు. కొద్దిరోజుల్లోనే కమిటీ మరో మారు సమావేశమై త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం కమిటీ సభ్యులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమిటీ సభ్యులు నర్సింగరావు, తనికెళ్ల భరణి, సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, దిల్ రాజు, హరీష్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, అల్లాని శ్రీధర్, గుమ్మడి విమల సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరాల వేళ్ళతో..!



'సహనం ఒక మంచి లక్షణం కావచ్చు కాని మా సహనం ముగింపుకొస్తోంది' అన్న సుప్రీం వ్యాఖ్యలు మోడీ సర్కార్కు కర్రు కాల్చి వాత పెట్టినట్లే ఉన్నాయి. ప్రధానంగా వలస కార్మికులకు రేషన్ కార్డులిచ్చి, వారు బతకడానికి అవసరమైన తిండి గింజలివ్వమని చెప్పి మూడేండ్లవుతున్నా ఇంకా ఎందుకు తాత్సారం చేస్తున్నారని సుప్రీం ఉంగరాల వేళ్ళతో మొట్టింది. తదుపరి విచారణ నవంబరు 19న జరుగుతుందని ఆలోగా తగు చర్యలు తీసుకోవాలని అదే చివరి అవకాశమంటూ ఘాటుగా హెచ్చరించింది. దేశంలోని పేదల పట్ల, వలస కార్మికుల సంక్షేమం పట్ల దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ స్థాయిలో స్పందించటం అభినందనీయం. తనకు తానుగా అన్నార్తులకు అండగా నిలవకపోగా, సుప్రీం చెప్పిన తరువాత కూడా ఇన్నేళ్లూ పట్టించుకోని మోడీ ప్రభుత్వం తీరు ఆక్షేపణీయం. 'దేశంలో ఏ ఒక్కరూ పస్తులతో పడుకున్నా మన స్వాతంత్ర్యానికి సంపూర్ణత లేదన్నట్టే!' అన్నారు మహాత్మాగాంధీ. ఆ మాట ప్రకారం చూస్తే.. ఆడంబరంగా అమృతోత్సవం జరుపుకొన్న 75 ఏండ్ల స్వరాజ్య పాలన తరువాత కూడా మనం ఇంకా సంపూర్ణత సాధించలేదు. దేశంలో రోజూ 19 కోట్ల మంది ప్రజలు ఖాళీ కడుపుతో పడుకుంటున్నారని జాతీయ ఆరోగ్య సర్వే నివేదించింది. అన్ని తరగతుల ప్రజలూ నిత్యావసరాల కోసం నానా ఇక్కట్లూ పడుతున్న పరిస్థితి రోజురోజుకీ పెరుగుతోంది. రెక్కాడితేనే కాని డొక్కాడని కోట్లాదిమంది శ్రామికుల జీవనం మరింత దుర్భరంగా మారింది. 2020 నాటి కోవిడ్ కాలం ఈ దుర్భర దృశ్యాన్ని దేశానికి కళ్లకు కట్టినట్టు చూపించింది. రోజువారీ పని ఒక్కసారిగా ఆగిపోతే- వలస కార్మికులు ఆ మరుసటి రోజుకే కడుపు నింపుకోవడం కనాకష్టమైన దుస్థితిని దృశ్యమానం చేసింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకొని, దేశంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండరాదని, తక్షణమే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు మంజూరు చేసి, బియ్యం వగైరా దినుసులు అందించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇది జరిగి మూడేళ్లు పూర్తయినా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. పైగా తమ పాలనలో దేశం బ్రహ్మాండంగా వెలిగిపోతున్నట్టు, ఆర్థిక వ్యవస్థ అద్భుతంగా పురోగ మించి, అందరూ ధనికులైపోతున్నట్టు గొప్పలు వల్లించింది. అంతర్జాతీయ ఆకలి సూచిలో 125 దేశాల్లో భారత్ 111వ స్థానంలో ఉందనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా పరిస్థితి అధమంగా ఉందని నివేదికలు వెల్లడిస్తే, అవన్నీ తప్పుడు లెక్కలని అధికార బీజేపీ నాయకులు ఖండించటానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారు. ప్రజల దైనందిన సమస్యలను గాలికొదిలేసి, ఉద్వేగ ఉద్రేక రాజకీయాలతో దేశాన్ని ఊగించటానికి ప్రధాని మోడీ సహా కాషాయ నేతలు తెగించారు. వాస్తవాలతో సంబంధం లేని ఉద్వేగాలూ, ఉన్మాదాలూ ఏ సమస్యనూ పరిష్కరించలేవు. పైగా పరిస్థితిని జటిలం చేస్తాయి. మోడీ హయాంలో జరిగిందిదే! ప్రపంచంలో 82 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతుంటే ..అందులో 20 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నారు. రోజూ పస్తులతో పడుకుంటున్న అన్నార్తుల్లో 24 శాతం మంది మనవాళ్లే! ఆకలి, పోషకాహార లేమి కారణంగా రోజూ 4500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఇలాంటి దుస్థితి నుంచి గట్టెక్కించటానికి యుపిఎ-1 ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటివి ఎంతోకొంత దోహదపడ్డాయి. 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నిధులు తగ్గించి ఈ చట్టాలను నిర్వీర్యం చేశారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లను అత్యంత సంపన్నులుగా మార్చే పథకాలూ విధానాలు చేపట్టి, సాధారణ ప్రజల అభివృద్ధిని గాలికొదిలేశారు. ఈ నయాఉదారవాద ఆర్థిక విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగుల నిజవేతనాలు భారీగా తగ్గిపోగా, నిత్యావసరాల ధరలు ఆకాశానికి ఎగసాయి. ఎగుమతి- దిగుమతి విధానం లోనూ కార్పొరేటు అనుకూల నమూనానే పాటించటం వల్ల వంటనూనె తదితర నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిపో యాయి. నువ్వులు, వేరుశనగ కాయలు, ఆయిల్ పామ్ గెలల ధరలు దారుణంగా తగ్గిపోయాయి. ఇటు రైతులకు నష్టం, అటు వినియోగదారులకు కష్టం కలిగించే కేంద్రం అంబాదానీ విధానం దేశానికి ప్రమాదకరం. సుప్రీంకోర్టు చీవాట్లు తరువాతనైనా కేంద్ర ప్రభుత్వం తన విధివిధానాలను, ప్రాధా న్యాలను ప్రజానుకూలంగా మార్చుకోవాలి. తక్షణమే వలస కార్మికులకు, పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించి, కేరళ తరహాలో పూర్తిస్థాయి నిత్యావసర వస్తువులను ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా అందజేయాలి.

# పొరలు ఒలిచే రచయిత




అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ సాహిత్య పురస్కారాన్ని ఈ ఏడాది గెలుచుకోవడం ద్వారా ఆ గౌరవం పొందిన తొలి ఆసియా రచయిత్రిగా నిలిచింది దక్షిణ కొరియాకు చెందిన హాన్ కాంగ్ (సరైన ఉచ్చారణ: హన్ గాన్ ). ప్రతి ఏడాదీ జరిగినట్టుగానే ఈసారీ అందరి అంచనాలు తలకిందులైనాయి. చైనా రచయిత్రి కాన్ షుయె, ఆస్ట్రేలియా రచయిత జెరాల్డ్ మర్నేన్, జపాన్ రచయిత హరూకి మురకామి నుంచి భారత మూలాలున్న సల్మాన్ రష్దీ వరకు ఎవరిని వరించొచ్చనే విషయంలో బెట్టింగ్స్ నడిచాయి. కానీ 'చారిత్రక విషాదాలను ప్రతిఘటించే, మానవ దుర్బలత్వాన్ని ఎత్తి చూపే తీక్షణమైన కవితాత్మక వచనానికి'గానూ హాన్ కాంగ్‌కు ఈ పురస్కారాన్ని ప్రకటించింది స్వీడిష్ అకాడెమీ. 2016లో తన కొరియన్ ఆంగ్లానువాద నవల 'ద వెజిటేరియన్ 'కు 'ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్' గెలుచుకున్న హాన్ కాంగ్ ఆ పురస్కారం పొందిన తొలి కొరియన్ రచయిత కూడా కావడం విశేషం. దక్షిణ కొరియా ప్రసిద్ధ రచయిత హాన్ సుయెంగ్-వొన్ కూతురిగా 1970లో జన్మించిన హాన్ కాంగ్ సాహిత్య ప్రయాణం- మనుషుల్ని మనుషులే పీక్కు తినే ఈ సమాజంలో దానికి విరుగుడు ఏమిటనే శోధనతో మొదలైంది. 'మనుషులు మొక్కలు కావాల్సిందని నా నమ్మకం' అంటాడు 28 ఏళ్లకే క్షయ వ్యాధితో మరణించినప్పటికీ కొరియన్ సాహిత్య రంగం మీద ప్రబలమైన ముద్రవేసిన యీ సంగ్. అదొక నిరసన! ప్రస్తుతం సుమారు ఐదు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియా చరిత్రలో మాయని మచ్చలైన జపాన్ దురాక్రమణ (1910–45), కొరియన్ యుద్ధం(1950–53) తర్వాత, అలాంటిదే- సైనిక పాలనకు వ్యతిరేకంగా తలెత్తిన విద్యార్థుల తిరుగుబాటు (1980)ను అణచివేసే క్రమంలో జరిగిన 'మే 18' ఘటన. కాంగ్‌కు తొమ్మిదేళ్లున్నప్పుడు ఆమె జన్మించిన గ్వాంగ్జు పట్టణం నుంచి వాళ్ల కుటుంబం సియోల్‌కు వెళ్లిపోయింది. సరిగ్గా నాలుగు నెలల తర్వాత అక్కడ వేలాది విద్యార్థులు, పౌరులు చనిపోయారు. తనకు ప్రత్యక్షంగా అనుభవం లేని ఈ ఘోరాలను పెద్దయ్యాక తెలుసుకునే క్రమంలో అంతులేని పశ్చాత్తాపానికి గురైంది కాంగ్. వాళ్ల కుటుంబం బతికుండటానికీ, ఇంకో కుటుంబం లేకుండాపోవడానికీ కారణమే లేదు. ఒక చిన్న నిర్ణయం వాళ్ల గతిని మార్చింది. గ్వాంగ్జు, ఆష్విట్స్, బోస్నియా- ప్రపంచమంతటా ఇదే హింస. అయితే, గాయాల పాలైనవారికి రక్తం ఇవ్వడం కోసం తమ భద్రతకు కూడా వెరవకుండా వేలాది మంది ఆసుపత్రుల ముందు వరుసలు కట్టిన ఫొటోలు కాంగ్‌లో ఉద్వేగాన్ని పుట్టించాయి. వర్తమానం గతాన్ని కాపాడుతుందా? బతికున్నవాళ్లు పోయినవాళ్లను కాపాడగలరా? 'దొరక్కపోయినా జవాబుల కోసం రచయితలు వెతకడం మానరు'. ఎంతటి క్రౌర్యానికైనా మనిషి వెనుదీయడుబీ అదే సమయంలో, 'రైల్వే ట్రాక్ మీద పడిపోయిన పసికందును కాపాడటానికి తన ప్రాణాలను సైతం లెక్కించడు'. మనిషిలోని ఈ రెండు ముఖాల ప్రహేళికను చిత్రిస్తూ 'హ్యూమన్ యాక్ట్స్' నవల రాసింది కాంగ్. రచనల్లో రాజకీయ ప్రకటనలు చేయాల్సిన అవసరం లేకుండా- మనిషిలోని అంతులేని క్రూరత్వాన్నీ, దాని మరుగునే ఉన్న మృదుత్వాన్నీ తవ్వి తీసింది. పుట్టిన రెండు గంటలకే చనిపోయి తన తల్లిదండ్రులు ఎన్నటికీ బయటపడలేని దుఃఖానికి కారణమైన తను ఎన్నడూ చూడని తన 'అక్క' హాన్ కాంగ్‌కు ఓ పుండులా మిగిలిపోయింది. 'గాయం అనేది మాన్చుకోవాల్సిందో, బయటపడాల్సిందో కాదుబీ దాన్ని ఆలింగనం చేసుకోవాలి' అంటుందామె. కాలం వల్ల, మరణం వల్ల, ఇతర విషాదాల వల్ల మనుషులు ఇతరులతో సంభాషించే శక్తిని కోల్పోతారు. అంధత్వం వల్ల రాయగలిగే, చదవగలిగే సామర్థ్యాన్ని కోల్పోయిన ఒక ప్రాచీన-గ్రీక్రు బోధకుడు, తీవ్ర కుటుంబ విషాదాల వల్ల నోరు లేకుండాపోయిన ఆయన విద్యార్థిని పరస్పరం సమాచారాన్ని పంచుకోవడానికి చేరుకునే గౌరవపూరిత సామీప్యతను చిత్రించడానికి 'గ్రీక్ లెసన్ ్స' నవల రాసింది కాంగ్. మనిషికీ మనిషికీ మధ్య ఉండాల్సిన 'నిరంతర మృదు స్పర్శ'ను నొక్కి చెప్పింది. తద్వారా భాషా సూక్ష్మతనూ, గెలుచుకోగలిగే జీవన సౌందర్యాన్నీ పట్టిచూపింది. హాన్ కాంగ్ ఎంత వేగంగా టైప్ చేయగలదంటే, 'నమ్మండి నమ్మకపోండి' లాంటి టీవీ షోలో పాల్గొనమని ఆమె మిత్రులు నవ్వుతూ అనేంతగా! ఆమె రచనల్లోని ధారకు సరితూగేట్టుగా టైప్ చేసే క్రమంలో పుట్టిన నొప్పులకు కొన్నాళ్లు వేళ్లు కదపలేని పరిస్థితి వచ్చింది. మణికట్టు నొప్పి వల్ల పెన్నుతోనూ రాయలేదు. కొంతకాలం పెన్నును తిరగేసి పట్టుకుని ఒక్కో అక్షరాన్ని నొక్కుతూ టైప్ చేసేది. కవయిత్రిగా మొదలైన కాంగ్‌కు సంగీతమూ తెలుసు. పాటలు రాసి, తానే స్వరపరిచి, ముందు వద్దనుకున్నా ఆ తర్వాత ఆ మొత్తం పాడి ఒక పది పాటల సీడీ విడుదల చేసింది. ఆమె రచనల్లోనూ ఈ సంగీతం మిళితమై ఉంటుంది. 1993లో మొదలైన కాంగ్ మూడు దశాబ్దాల సాహిత్య ప్రయాణంలో నవలలు, నవలికలు, కథలు, కవితలు, వ్యాసాలు రాసింది. ఎన్నో పురస్కారాలను అందుకుంది. తరచూ వేధించే తీవ్రమైన తలనొప్పులు తనను అణకువగా ఉంచడంలో సాయపడుతున్నాయంటుంది. ఆమెకు ఒక కొడుకు. నోబెల్ వార్త తెలిసినప్పుడు అతడితో కలిసి కాఫీ తాగుతోందట. 2114 సంవత్సరంలో ప్రచురించనున్న 'ఫ్యూచర్ లైబ్రరీ ప్రాజెక్ట్' కోసం 'డియర్ సన్, మై బిలవ్డ్' సమర్పించిందామె. అందులో ఏం రాసివుంటుంది? మనిషి హింసను ఎదుర్కొనే సున్నిత ప్రతీకారం మరింత మానవీయతను చూపడమేనని మరోసారి నొక్కి చెప్పివుంటుందా!

# గురుడి చందమామ యూరోపా...మంచు లోకంలో మహా సముద్రం!

### జీవులకు ఆవాసయోగ్యమేనా?
### అధ్యయనానికి నాసా 'యూరోపా క్లిప్పర్'మిషన్
### నేడు ఫ్లోరిడా నుంచి ప్రయోగం
### 2030లో గురుడి కక్ష్యలోకి అంతరిక్ష నౌక
### ప్రాజెక్టు వ్యయం రూ.42 వేల కోట్లు


"ప్రాణం... ఎపుడు మొదలైందో... తెలుపగల తేదీ ఏదో గుర్తించేందుకు వీలుందా?" అని ప్రశ్నిస్తారొక సినీ కవి. నిజమే. ప్రాణం ఎప్పుడు మొదలైంది? ఎలా మొదలైంది? భూమి కాకుండా అనంత విశ్వంలో ఇంకెక్కడైనా జీవులున్నాయా? కోట్లాది గెలాక్సీలు, తారాతీరాలు, గ్రహాలు, ఆస్టరాయిడ్లు, తోకచుక్కలు... సుదూరాన ఎన్నో కొత్త లోకాలు, మరెన్నో ప్రపంచాలు! వీటిలో ఎక్కడైనా ప్రాణికోటి వర్ధిల్లుతోందా? ఆ జీవరాశి జాడ తెలిసేదెలా? భూమి మినహా విశ్వంలో జీవులకు ఆవాసయోగ్యమైన ప్ర దేశాలను కనిపెట్టేదెలా? వాతావరణం, పరిస్థితుల పరంగా జీవుల మనుగడకు ఆలంబనగా నిలిచే సానుకూల ప్ర దేశాలు మన సౌరవ్యవస్థలో ఉన్నాయా? జవాబులు తెలియాలంటే గ్రహాంతర జీవం కోసం అన్వేషించాలి. మరి ఎలా వెదకాలి? ఎక్కడని వెదకాలి? శోధించేందుకు సరైన, అత్యుత్తమ జగత్తు ఏదైనా ఉందా? అంటే... ఉంది! దాని పేరు యూరోపా. బృహస్పతిగా పిలిచే గురు గ్రహానికి అది ఒక చందమామ. యూరోపాపై పరిశోధనకు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా'భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 9:49 గంటలకు ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి 'యూరోపా క్లిప్పర్'అంతరిక్ష నౌకను ప్రయోగిస్తోంది. 'స్పేస్ ఎక్స్'సంస్థకు చెందిన ఫాల్కన్ హెవీ రాకెట్ దాన్ని నింగికి మోసుకెళ్లనుంది.

### నీరు-రసాయనాలు-శక్తి
### ఈ మూడు వనరుల నెలవు!

జీవావిర్భావంలో కీలక పాత్ర పోషించే మూడు అంశాలు... ద్రవరూప జలం, రసాయనాలు, శక్తి. 'జలం ఎక్కడో జీవం అక్కడ'అనేది నానుడి. జీవులు ఆహారంగా స్వీకరించే పోషకాలను నీరు కరిగిస్తుంది. కణాంతర్గత జీవక్రియల్లో రసాయనాల రవాణాకు, అలాగే కణాలు వ్యర్థాలను తొలగించుకోవడానికి నీరు కీలకం. ఈ కోణంలో చూస్తే యూరోపాపై ఓ భారీ సముద్రమే ఉంది! జీవం పుట్టుకకు కర్బనం, ఉదజని, ఆమ్లజని, నత్రజని, గంధకం, భాస్వరం తదితర రసాయనిక పదార్థాలు అత్యావశ్యకం. అవి యూరోపా ఆవిర్భావ సమయంలోనే దానిపై ఉండి ఉండొచ్చు. ఇక తోకచుక్కలు, గ్రహశకలాలు యూరోపాను ఢీకొని మరిన్ని సేంద్రియ అణువులను దానిపై వదిలి ఉంటాయని భావిస్తున్నారు. భూమ్మీద శక్తికి సూర్యుడే మూలాధారం. కిరణజన్యసంయోగ క్రియ సాయంతో మొక్కలు ఆహారం తయారుచేసుకుంటాయి. మొక్కలను తినడం వల్ల మానవులు, జంతువులకు శక్తి బదిలీ అవుతుంది. కానీ యూరోపాలోని మహాసంద్రంలో జీవులు ఉంటే వాటి శక్తికి కిరణజన్యసంయోగక్రియ ఆధారం కాకపోవచ్చని, రసాయన చర్యల శక్తి మాత్రమే వాటికి లభిస్తుందని ఊహిస్తున్నారు. యూరోపాలోని మహాసముద్ర అడుగు భాగం రాతిపొరతో నిర్మితమైంది. ప్రాణుల మనుగడకు కావాల్సిన రసాయన పోషకాలను అక్కడి హైడ్రోథర్మల్ యాక్టివిటీ అందించగలదని అంచనా. భూమ్మీది సముద్రాల్లో మాదిరిగా యూరోపాలోని సముద్రంలోనూ రసాయన క్రియల వల్ల హైడ్రోథర్మల్ వెంట్స్ ఏర్పడే అవకాశముంది. భూమిపై మాదిరిగానే ఈ హైడ్రోథర్మల్ వెంట్స్ యూరోపా మీద కూడా పర్యావరణ వ్యవస్థలకు ఊతమిస్తాయని భావిస్తున్నారు. ద్రవరూప జలం, రసాయనాలు, శక్తి... ఇవన్నీ ఉన్నా జీవావిర్భావానికి సమయం పడుతుంది. అలాంటి కాలం గడిచిపోయి ఇక జీవం పుట్టబోతున్న సమయం ఆసన్నమైన ప్రపంచాల కోసం మనం అన్వేషించాలి. అదిగో... సరిగ్గా ఇక్కడే శాస్త్రవేత్తల కళ్లు మన సౌరకుటుంబంలోని యూరోపాపై పడ్డాయి. గ్రహాంతర జీవాన్వేషణ దిశగా మనకు గట్టి హామీ ఇస్తున్న మరో ప్రపంచం యూరోపానే!

### క్లిప్పర్... అంతరిక్ష నౌకలకు పెద్దన్న!

గ్రహాంతర అన్వేషణలో 'నాసా'ఇప్పటిదాకా రూపొందించిన అంతరిక్ష నౌకల్లో అతి పెద్దది 'యూరోపా క్లిప్పర్'. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.42 వేల కోట్లు. క్లిప్పర్ నౌక మొత్తం బరువు 6 టన్నులు. నౌక బరువు 3,241 కిలోలు కాగా ఇంధనం బరువు 2,759 కిలోలు. దాదాపు సగం బరువు ఇంధనానిదే. నౌకలో యూరోపా ఇమేజింగ్ సిస్టమ్, థర్మల్ ఎమిషన్ ఇమేజింగ్ సిస్టమ్, మ్యాపింగ్ ఇమేజింగ్ స్పెక్ట్రోమీటర్, అల్ట్రావయొలెట్ స్పెక్ట్రోగ్రాఫ్, మాస్ స్పెక్ట్రోమీటర్, సర్ఫేస్ డస్ట్ మాస్ అనలైజర్, మాగ్నెటోమీటర్ తదితర 9 శాస్త్రీయ పరికరాలున్నాయి. 'యూరోపా క్లిప్పర్'ఎత్తు 16 అడుగులు. 24 ఇంజిన్లు, 3 మీటర్ల వ్యాసంతో హై గెయిన్ యాంటెన్నా అమర్చారు. సౌరఫలకాలు అన్నీ విచ్చుకుంటే వాటి పొడవు అటు చివర నుంచి ఇటు చివరకు 100 అడుగుల పైనే. బాస్కెట్ బాల్ కోర్టు పొడవు ఎంతో ఆ సోలార్ ప్యానెల్స్ పొడవు అంత! సూర్యుడు-భూమి మధ్య గల దూరంతో పోలిస్తే భూమి-గురుడుల మధ్య దూరం 5 రెట్లు ఎక్కువ (77 కోట్ల కిలోమీటర్లు). సూర్యుడు-గురుడుల నడుమ దూరం ఎక్కువ కనుక గురుడి చెంత సూర్యకాంతి తక్కువగా, సూర్యకిరణాలు



బలహీనంగా ఉంటాయి. భారీ అంతరిక్ష నౌక అయిన క్లిప్పర్ పరిశోధనలు చేయాలన్నా, సేకరించిన డేటాను భూమికి ప్రసారం చేయాలన్నా అధిక శక్తి అవసరం. అందుకే అంత పెద్ద సోలార్ ప్యానెల్స్ పెట్టారు. ఇంధనం పొదుపు నిమిత్తం 'యూరోపా క్లిప్పర్'తన ప్రయాణంలో భూమి, అంగారకుడుల గురుత్వశక్తిని వాడుకుంటుంది. అలా ఐదున్నరేళ్లలో అది సుమారు 290 కోట్ల కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. గురుగ్రహపు మరో చంద్రుడు 'గానిమీడ్'గురుత్వ శక్తిని వాడుకుంటూ 'యూరోపా క్లిప్పర్'తన వేగాన్ని తగ్గించుకుని 2030 ఏప్రిల్ నెలలో గురుగ్రహం కక్ష్యలోకి చేరుతుంది. అనంతరం పలు సర్దుబాట్లతో గురుడి కక్ష్యలో కుదురుకుని చంద్రుడైన యూరోపా చెంతకు వెళ్ళేందుకు మార్గం సుగమం చేసుకుంటుంది. ఇందుకు ఓ ఏడాది పడుతుంది. అనంతరం మూడేళ్లపాటు గురుడి కక్ష్యలోనే క్లిప్పర్ నౌక పరిభ్రమిస్తూ 49 సార్లు యూరోపా దగ్గరకెళ్లి అధ్యయనం చేస్తుంది. 21 రోజులకోసారి గురుడి చుట్టూ ప్రదక్షిణ పూర్తిచేస్తూ యూరోపా ఉపరితలానికి బాగా సమీపంగా 25 కిలోమీటర్ల దూరంలోకి క్లిప్పర్ నౌక వెళ్లొస్తుంటుంది. రేడియేషన్ ముప్పు దృష్ట్యా క్లిప్పర్ అంతరిక్ష నౌకను నేరుగా యూరోపా కక్ష్యలో ప్రవేశపెట్టబోవడం లేదు. గురుడి కక్ష్యలోనూ రేడియేషన్ తీవ్రత అధికం. ఆ ప్రమాదాన్ని తప్పించడం కోసం క్లిప్పర్ నౌకను గురుడి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. రేడియేషన్ బారి నుంచి నౌకలోని ఎలక్ట్రానిక్ వ్యవస్థలను కాపాడటానికి 9 మిల్లీమీటర్ల మందం గల అల్యూమినియం గోడలతో 'వాల్ట్'ఏర్పాటుచేశారు. యూరోపా జియాలజీ, మూలకాల కూర్పు, ఉష్ణోగ్రతలను క్లిప్పర్ నౌక పరిశీలిస్తుంది. మహాసముద్రం లోతును, లవణీయతను కొలుస్తుంది. యూరోపా గురుత్వక్షేత్రాన్ని, దాని ప్రేరేపిత అయస్కాంత క్షేత్రాన్ని అధ్యయనం చేస్తుంది. యూరోపా ఉపరితలంపై ఎరుపు-ఆరెంజ్ కలబోత రంగులో కనిపించే సేంద్రియ పదార్థాన్ని విశ్లేషిస్తుంది. అది మహాసముద్రం నుంచి ఉద్భవించిందో లేక సమీపంలోని చంద్రుళ్ల శిథిలాలతో తయారైందో పరిశీలిస్తుంది. గురుగ్రహం, దాని చంద్రుళ్ళు గానిమీడ్, యూరోపా, కలిస్టోలను పరిశోధించడానికి యూరోపియన్ అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ) 2023లో ప్రయోగించిన 'జూపిటర్ ఐసీ మూన్స్ ఎక్స్‌ప్లరర్'(జ్యూస్) అంతరిక్ష నౌక కూడా 2031 జులైలో గురుడి కక్ష్యలో ప్రవేశిస్తుంది.

### యూరోపా... మరో జల ప్రపంచం!

జీవాన్వేషణలో యూరోపాను 'నాసా'ప్రత్యేకంగా ఎంచుకోవడానికి కారణాలు లేకపోలేదు. గురుగ్రహానికి 95 ఉపగ్రహాలు (చంద్రుళ్లు) ఉన్నాయి. వీటిలో పెద్దవైన నాలుగు చంద్రుళ్లను ఇటలీకి చెందిన ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో గెలీలీ 1610లో కనుగొన్నారు. ఆ చంద్రుళ్ల పేర్లు... అయో, యూరోపా, గానిమీడ్, కలిస్టో. వీటిలో 'ఐసీ మూన్'యూరోపా సైజులో మన చంద్రుడి కంటే కొంచె చిన్నదిగా ఉంటుంది. యూరోపా ఉపరితలం గడ్డకట్టిన మంచుతో నిండివుంది. ఆ మంచు పొర మందం 15–25 కిలోమీటర్లు. మంచు పొర కింద 60–150 కిలోమీటర్ల లోతున సువిశాల ఉప్పునీటి మహాసముద్రం ఒకటి ఉందట. గతంలో పయనీర్–10, పయనీర్–11, వోయేజర్–1, వోయేజర్–2, గెలీలియో, కేసిని, జునో మిషన్స్ ఆ మహా సముద్రం ఆనవాళ్లను గుర్తించాయి. భూమ్మీద అన్ని సముద్రాల్లో ఉన్న నీటి కంటే రెట్టింపు నీరు యూరోపాలోని మహాసంద్రంలో ఉండొచ్చని విశ్వసిస్తున్నారు. యూరోపాపై పెద్ద సంఖ్యలో దర్శనమిస్తున్న పగుళ్లు, కొద్దిపాటి బిలాల ఆధారంగా చూస్తే దాని ఉపరితలం 'యుక్త వయసు'లోనే ఉందని, భౌగోళికంగా క్రియాశీలకంగా ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. 'నాసా'యూరోపా క్లిప్పర్ మిషన్ ప్రధాన లక్ష్యం... యూరోపాపై ప్రస్తుతం జీవం ఉందో, లేదో నిర్ధారించడం కాదు. అంటే... యూరోపా ఉపరితలపు మంచు పొరను క్లిప్పర్ నౌక తవ్వదు (డ్రిల్ చేయదు). అలాగే అక్కడి సముద్రంలోకి చొచ్చుకెళ్లి పరిశీలించదు. యూరోపా మంచు పొర కింద గల మహాసముద్రంలో జీవం మనుగడ సాగించడానికి దోహదపడే సానుకూల పరిస్థితులున్నాయా? జీవులకు ఆవాసం కల్పించే సామర్థ్యం యూరోపాకు ఉందా? అసలక్కడ జీవం మనుగడ సాధ్యమేనా? వంటి అంశాలు తెలుసుకోవడానికే నాసా ఈ ప్రయత్నం చేస్తోంది. భవిష్యత్ మిషన్లకు కావాల్సిన కీలక సమాచారాన్ని 'యూరోపా క్లిప్పర్'సంపాదిస్తుంది. శని గ్రహపు చంద్రుడైన ఎన్సెలాడస్ ఉపరితలం నుంచి గీజర్ల మాదిరిగా నీటి ఆవిర్లు రోదసిలోకి విడుదలవుతున్నట్టు గతంలో గుర్తించారు. యూరోపా ఉపరితలం నుంచి పైకి లేస్తున్న నీటి ఆవిర్లు కూడా అలాంటివేనా అనే అంశాన్ని 'యూరోపా క్లిప్పర్'పరిశోధిస్తుంది.